


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 277, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 16-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## భారత్‌పై ఆంక్షలు విధించాలి



కెనడాలో సిక్కుల భద్రతపై ఆ దేశ న్యూ డెమోక్రాటిక్ పార్టీ నేత జగ్మీత్ సింగ్ ఆందోళన వ్యక్తంచేశారు.

కెనడాలో సిక్కుల భద్రతపై ఆ దేశ న్యూ డెమోక్రాటిక్ పార్టీ నేత మిగతా 2లో

## ట్రంప్‌కు ఏదైనా జరిగితే వదలం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్‌పై ఇప్పటివరకు మూడుసార్లు హత్యాయత్నాలు జరిగాయి.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్‌పై ఇప్పటివరకు మూడుసార్లు మిగతా 2లో

## అమెరికాతో కీలక డీల్.. ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు భారత్ సంతకాలు



సరిహద్దుల్లో చైనా, పాకిస్థాన్‌ల నుంచి నిరంతరం ముప్పు పొంచివున్న వేళ.. సైన్యాన్ని మరింత పటిష్టపరిచేలా భారత్ కీలక ఒప్పందం చేసుకుంది.

సరిహద్దుల్లో చైనా, పాకిస్థాన్‌ల నుంచి నిరంతరం ముప్పు పొంచివున్న వేళ.. సైన్యాన్ని మరింత పటిష్టపరిచేలా భారత్ కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికా నుంచి అత్యాధునిక సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు డీల్‌పై మిగతా 2లో

### 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

# సీఎం చంద్రబాబు భేటీ

రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఇంచార్జ్ మంత్రులను నియమించిన ప్రభుత్వం

టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు.

ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని..ఎమ్మెల్యేలకు మరోసారి స్పష్టం చేయనున్నారు.

ఇప్పటికే మద్యం షాపు యజమానులను బెదిరించిన.. పలువురు ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది.

ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండాలని ఈ సమావేశంలో చర్చించనున్నారు.



టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేలతో సమావేశం అయిన మిగతా 2లో

### విద్యార్థుల త్రాగునీటి సమస్య

## తీర్చిన డిప్యూటీ సీఎం



పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో 449 మంది విద్యార్థులు ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రక్షిత త్రాగునీరు సదుపాయం లేక విద్యార్థులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లింది. వెంటనే రంగంలోకి దిగిన డిప్యూటీ సీఎం సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమీపంలోని శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్ వద్ద మంచినీరు వస్తున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. రైస్ మిల్ యాజమాన్యంతో మాట్లాడి వారిని ఒప్పించారు. 4 లక్షల నిధులతో ఆర్వో ప్లాంట్ కు రైస్ మిల్ నుండి మంచినీటి సరఫరా ఏర్పాటు చేయడం కోసం డెడికేటెడ్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు స్వచ్ఛమైన రక్షిత త్రాగునీరు అందించేలా వెంటనే చర్యలు తీసుకున్న అధికార యంత్రాంగం, శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్ యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### 48 గంటల్లో

## నిందితులను పట్టుకున్నాం



- ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచారం
- ఈ ఘటన చాలా బాధాకరమన్న హోంమంత్రి
- ఈ కేసులో నిందితులను 48 గంటల్లోనే పట్టుకున్నామని వెల్లడి
- నేరాలు చేసినవాళ్లు తప్పించుకోకుండా చర్యలు ఉంటాయని వ్యాఖ్య

అమరావతి: శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో నిందితులను 48 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారని ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. వారికి వేగంగా శిక్ష పడాలని సీఎం చంద్రబాబు మిగతా 2లో

## దిగుమతుల నుంచి.. ఎగుమతులు చేసే స్థాయికి

దిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ ఫోన్ల తయారీ గురించి ప్రస్తావించారు.

సెమీకండక్టర్ విభాగంలో పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పిన ఆయన త్వరలోనే పూర్తిగా మేడిన్ ఇండియా మొబైల్స్ తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.



## ఏపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి



ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర రహదారి మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలకమైన సమాచారం అందించారు.

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర రహదారి మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలకమైన సమాచారం అందించారు. మిగతా 2లో

- సీఎం చంద్రబాబును నిలదీసిన వైఎస్ జగన్
- ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి మీవారికి అప్పగింత అవినీతికి స్కెచ్ కాదా?
- మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటు చేసి షాపులను కొట్టేయడం నిజం కాదా?
- ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గించి, మద్యం రేటు తగ్గించి, మద్యం నాణ్యత తగ్గించి, మద్యం అమ్మకాలు పెంచడం.. డిస్టిలరీల ద్వారా లంచాలు తీసుకోవడానికి కాదా?
- ఎమ్మార్పీపై రేట్లు పెంచి వసూలు చేయడానికి అనుమతినిచ్చి నీ మాఫియా ద్వారా వసూళ్లలో వాటా పొందడం నిజం కాదా?
- చదువులు, ఇతర బాగోగుల కోసం ఖర్చు చేయాల్సిన ప్రజల ఆదాయాలను మీ జేబుల్లో వేసుకునేందుకు పన్నిన అవినీతి పథకం కాదంటారా?
- ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారే కానీ ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడం లేదు?
- లక్షల సంఖ్యలో ఉద్యోగాలంటూ అబద్ధాల మీద అబద్ధాలాడి మీ స్వార్థంతో 15 వేల మందిని రోడ్డు పాలు చేస్తారా?

### మీరే కదా బాబూ.. లిక్కర్ మాఫియా

# సూత్రధారి, పాత్రధారి



మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. మీ అక్రమార్జన కోసం.. మీకు, మీ వారికి అవినీతి డబ్బు సంపాదించడంకోసం మీరు అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరించారు. 'అక్కచెల్లెమ్మల ఉసురు, యువత ఉసురు, ఆరోగ్యం రూపేణా ప్రజల ఉసురు మీరు పోసుకున్నట్లే. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఇప్పటికే

అమరావతి: 'లిక్కర్ మాఫియా, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి మీరు కాదా?' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును 'ఎక్స్' వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, తిరోగమన బాట పట్టించారు. అవినీతే ధ్యేయంగా తెచ్చిన లిక్కర్ పాలసీతో రాష్ట్రాన్ని మరింత వెనక్కి లాగుతున్నారు. మీ చర్యలను వెంటనే సరిదిద్దుకోండి. లేకుంటే ప్రజలు తిరగబడతారు' అని మిగతా 2లో

### తాళాలు వేసిన వారిపై

## క్రిమినల్ కేసులు పెట్టండి



- గురుకులాలకు తాళాలు. యజమానులపై కేసులు పెట్టాలని మంత్రి పొన్నం ఆదేశం
- అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో తెలంగాణలోని పలు గురుకుల పాఠశాలల భవనాలకు ఆయా యజమానులు తాళాలు వేశారు.. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- గురుకుల పాఠశాల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్ : అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో తెలంగాణలోని పలు గురుకుల పాఠశాలల భవనాలకు ఆయా యజమానులు తాళాలు వేశారు.. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు..గురుకుల పాఠశాల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో

### నేవీ రాడార్ ప్రాజెక్టు పనులకు

# రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపన

**రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం: సీఎం రేవంత్**

ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి.. క్యాబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చ!

గురువారం హస్తినలో సీడబ్ల్యూసీ సమావేశం

క్యాబినెట్ విస్తరణపై చర్చించి గ్రీన్ సిగ్నల్‌తో వచ్చే అవకాశం

రేపటి సమావేశంపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు

అబ్దుల్ కలాంకు సీఎం ఘన నివాళులు..



పూడూరు: భారత నౌకాదళానికి సంబంధించిన 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ రాడార్ కేంద్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, నేవీ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్టేషన్ నిర్మాణానికి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న 'ఈస్టర్న్ నావెల్ కమాండ్'కు ఆరు నెలల క్రితమే అప్పగించింది. మిగతా 2లో

### గురుకులాలు

## మూసి వేసేందుకు కుట్ర



- అద్దె కూడా చెల్లించలేని దీనస్థితిలో ప్రభుత్వంఢిల్లీకి మూటల పంపేందుకు డబ్బులుంటాయ్
- కానీ భవన అద్దెలు మాత్రం చెల్లించరు
- రేవంత్ పై విరుచుకుపడ్డ కేటీఆర్
- దిగజారుతున్న విద్యావ్యవస్థకు ఇది పరాకాష్ట
- కాంగ్రెస్ పై హరీశ్ రావు గరం గరం

హైదరాబాద్ తెలంగాణలో గురుకులాలు మూసివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఢిల్లీకి మూటలు పంపేందుకు, కమీషన్లు వచ్చే బడా కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులకు వేల కోట్లు ఉన్నాయి కానీ.. పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల అద్దెలు చెల్లించడానికి పైసలు లేవా ? అని ప్రశ్నించారు కేటీఆర్. సిగ్గు, సిగ్గు.. ఇది గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర లాగా కనబడుతుందని మిగతా 2లో

## తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టండి

దసరా సెలవుల అనంతరం గురుకులాలు, కాలేజీలు, పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయని, 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని అన్నారు. అయితే గురుకుల భవనాలకు చెల్లించాల్సిన బకాయిలు ఈ 10 నెలల్లో పెట్టినవి కావని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ విషయాన్ని యజమానులు గమనించాలన్నారు. ఇప్పటికే ఈ విద్యాలయ భవనాల బకాయిల విషయంపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో చర్చించామని, చెల్లింపులపై సమావేశాలు కూడా నిర్వహించామని చెప్పారు.నేడో, రేపు నిధులు విడుదల చేసే సమయంలో ఎవరో చెప్పిన మాటలు నమ్మి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని భవనాల యజమానులకు హితవు పలికారు. "బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రక్రియ కొనసాగుతోంది. గురుకుల మంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నాను.. గురుకులాల వద్ద పెట్టిన బ్యానర్లు వెంటనే తొలగించి.. సక్రమంగా తరగతులు కొనసాగనివ్వండి. నేను, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, అన్ని గురుకులాలపై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు స్వాగతం పలకండి. విద్యాబోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీకు బకాయిలు చెల్లించే బాధ్యత మాది లేదంటే నన్ను గాని, ముఖ్యమంత్రిని కానీ, అదీ కుదరకపోతే అధికారులను కలవండి. పాత బకాయిలతో సహా మెస్ చార్జీలు కూడా 3 రోజుల క్రితమే చెల్లించాం. ఇకపై ఎవరైనా గురుకుల భవనాలకు తాళాలు వేస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఎవరైనా యజమానులు ఇబ్బందులు పెడితే గురుకుల ప్రిన్సిపల్ అర్జీపోల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయండి. సదరు యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కలెక్టర్లకి కూడా ఆదేశాలిస్తున్నాం. ప్రత్యామ్నాయంగా అక్కడ నుండి ఖాళీ చేసి వేరే భవనాలు చూడండి" అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## గురుకులాలు మూసి వేసేందుకు కుట్ర

కేటీఆర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.దిగజారుతున్న విద్యావ్యవస్థకు ఇది పరాకాష్ట గురుకులాలకు అద్దెలు ఇంకెప్పుడు చెల్లిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రోజురోజుకి దిగజారిపోతున్న విద్యావ్యవస్థ గురించి విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న మీరు ఇంకెప్పుడు పట్టించుకుంటారని నిలదీశారు. గత 10 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యజమాని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌కు తాళం వేశారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాల నిర్వహణ అధ్వాన్న స్థితికి చేరుకుందనడానికి ఇది మరొక నిదర్శనమని ఫైర్ అయ్యారు. ఇలా మూతపడటం దిగజారుతున్న విద్యావ్యవస్థకు పరాకాష్ట అంటూ వ్యాఖ్యానించారు హరీశ్ రావు..

## దిగుమతుల నుంచి.. ఎగుమతులు చేసే స్థాయికి

ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ ఫోన్ల తయారీ గురించి ప్రస్తావించారు.సెమీకండక్టర్ విభాగంలో పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పిన ఆయన త్వరలోనే మేడిన్ ఇండియా మొబైల్స్ తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొబైల్ తయారీ యూనిట్లు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. "2014లో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 200కి చేరిందన్నారు. ఇంతకుముందు ఫోన్లను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఏకంగా ఆరు రెట్లు మొబైల్స్‌ను ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచ దేశాలకు మేడిన్ ఇండియా మొబైల్స్ అందించాలని చూస్తున్నాం. సెమీ కండక్టర్స్ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాం" అని మోదీ వెల్లడించారు. ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయన్నారు. సాంకేతికత వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మంచి కోసమే వినియోగించాలని హితవు పలికారు.

## ఏపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు.ఈ వివరాలను ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికపై పంచుకున్నారు, ఇది రాష్ట్రానికి మంచి ఆర్థిక మద్దతు అవుతుంది.ఈ నిధులు ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కిలోమీటర్ల పొడవైన 12 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) ద్వారా అందించబడ్డాయి. ఈ అభివృద్ధి కార్యక్రమం రాష్ట్ర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడనుంది, మరియు ప్రజలకు మెరుగైన రోడ్డు వసతులు అందించడానికి అనువుగా ఉంటుంది.గుంటూరు - నల్లపాడు రైల్వే మార్గం వద్ద, రూ.98 కోట్లతో శంకర్ విలాస్ ఆర్వోబీని నాలుగు వరుసలుగా నిర్మించడానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు, ఇది ప్రయాణికుల కోసం సమర్థవంతమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడంలో సహాయపడుతుంది.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు, ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరాలను గురించి చర్చించారు. చంద్రబాబు నాయుడు ఇలాంటి ప్రాజెక్టుల గురించి మాట్లాడిన కొన్ని రోజుల్లోనే, నితిన్ గడ్కరీ ఈ కీలక ప్రకటన చేశారు, ఇది రాష్ట్రానికి ఎంతో ఆసక్తికరమైన విషయం.ఈ నిధుల మంజూరు, ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల అభివృద్ధికి సంబంధించిన అనేక అవకాశాలను తెరువుతుంది. రోడ్ల మౌలిక వసతులు మెరుగవ్వడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు చోటుచేసుకోవచ్చు. దీనితో, స్థానిక ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా మరియు వ్యాపార అవకాశాలు లభిస్తాయి, రాష్ట్ర అభివృద్ధి పథంలో ఇది మరింత ముందుకు తీసుకెళ్ళే అనువైన దశగా భావిస్తున్నారు.ఈ చర్యలు రాష్ట్ర ప్రజలకు మంచితనం చేకూర్చి, అభివృద్ధి నూతన దారులు సృష్టించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది బాగా ఉపయోగపడే మార్గం, మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి అందించిన మద్దతుకు రాష్ట్ర ప్రభుత్వం అభినందనలు తెలుపుతుంది.

## 48 గంటల్లో నిందితులను పట్టుకున్నాం

ఆదేశించినట్లు చెప్పారు.దీనిపై విచారణను ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు."సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. దీనిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని కోరుతున్నాం. ఇళ్లు, వాణిజ్య సముదాయాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసుశాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యమవుతుంది. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. వాటిని వినియోగించి నేర నియంత్రకు సహకరించాలి. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన ఘటనలో ఐదుగురు నిందితులను పట్టుకోగా.. వారిలో ఒకరిపై 37 కేసులు ఉన్నాయి. ఆ నిందితుడిపై అత్యాచార ఆరోపణలూ ఉన్నాయి. అందుకే త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హోం మంత్రి అన్నారు.

## 'కల్తీ మద్యం గురించి జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం'

కల్తీ మద్యంపై జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, ఐదేళ్లలో మద్యం ద్వారా జగన్ వేల కోట్లు దోచుకుంటే చంద్రబాబు రూ.5 వేల కోట్ల ఆదాయం తెచ్చారని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ప్రతి నెల రూ.250 కోట్లు లోటస్‌పాండ్‌కు తరలించేవారని ఆరోపించిన సోమిరెడ్డి.. రూ.100 కోట్ల అవినీతి ఆరోపణలకే కేజ్రీవాల్, సిసోడియా జైలుకెళ్లారని, కానీ వందల కోట్ల స్కామ్ చేసిన జగన్ బయట తిరుగుతున్నారని అన్నారు. జగన్ ఇప్పటికైనా నీచ రాజకీయాలు ఆపాలని హితవు పలికారు.ఇదిలా ఉంటే ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చి టెండర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాల బధ్యత అప్పగించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ట్విటర్ వేదికగా స్పందించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి.. ప్రభుత్వం ఆధ్వర్యంలో అద్భుతంగా నడుస్తున్న మద్యం దుకాణాలను ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని వేల కోట్లు దోచుకోవాలని ప్లాన్ చేస్తోందని, సిండికేట్లుగా ఏర్పడి మద్యం మాఫియాను సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కామెంట్లను టీడీపీ నేతలంతా స్ట్రాంగ్‌గా కౌంటర్ చేస్తున్నారు.వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మద్యం అమ్మకాల ద్వారా జగన్ వేల కోట్ల రూపాయలు సంపాదించారని ఆయన ఆరోపించారు. జే గ్యాంగ్ బ్రాండ్లను బలవంతంగా ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. కల్తీ మద్యంపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చంద్రబాబుకు జగన్ మాదిరి సంపాదించడం తెలియదని చెప్పారు. లాటరీ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించారని తెలిపారు. ప్రముఖ కంపెనీల బ్రాండ్లను చంద్రబాబు అందుబాటులోకి తెస్తున్నారని చెప్పారు.

## భారత్‌పై ఆంక్షలు విధించాలి



జగ్మీత్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో భారత్‌పై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. "భారత దౌత్యవేత్తలను బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నాను. ఆ దేశంపై దౌత్యపరమైన ఆంక్షలు విధించాలని పిలుపుని స్తున్నాం. అలాగే మన దేశంలో ఆర్ఎస్ఎస్ నెట్ వర్క్‌పై నిషేధం విధించాలి. మన గడ్డపై వ్యవస్థీకృత నేరాల్లో భాగమైన వారిపై కఠిన చర్యలు ఉండాలి" అంటూ భారత్ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్‌డీపీ గతంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు చెందిన లిబరల్ పార్టీ ఆఫ్ కెనడాకు మిత్రపక్షంగా ఉండేది.

## నేవీ రాడార్ ప్రాజెక్టు పనులకు రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపన



దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్‌తో పాటు టౌన్‌షిప్ నిర్మాణం కానుంది. ఇందులో పాఠశాలలు, ఆసుపత్రి, బ్యాంక్, మార్కెట్ వంటి సదుపాయాలుంటాయి. నేవీ యూనిట్‌లో సుమారు 600 మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఉంటారు. మొత్తంగా ఈ టౌన్‌షిప్‌లో సుమారు 2,500-3,000 మంది నివసించే అవకాశముంది. ఈ ప్రాజెక్టులో భాగంగా దామగుండం రిజర్వ్ ఫారెస్టు చుట్టూ దాదాపు 27 కి.మీ. రోడ్డును నిర్మించనున్నారు. కొత్త వీఎల్ఎఫ్ కేంద్రాన్ని 2027 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొని కలాంకు నివాళులు అర్పించారు. అంతకుముందు ట్విట్టర్ వేదికగా రేవంత్ రెడ్డి.. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించి, దేశ రక్షణ దిశను మార్చి, క్షిపణి పితామహుడయ్యాడని కలాంను కొనియాడారు. అంతేగాక అంతరిక్ష పరిశోధనల్లో ఇండియా కలలకు రెక్కలు తొడిగారని, ప్రజల రాష్ట్రపతిగా, యువతకు స్ఫూర్తి మంత్రంగా నిలిచిన అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వినమ్ర నివాళి అని రాసుకొచ్చారు.దామగుండం నేవీర రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభమైంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ రాడార్ స్టేషన్ శంకుస్థాపన ఈ రోజు (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు జరిగింది.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఈ రాడార్ స్టేషన్ ఏర్పాటు కానుంది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోంది.కాగా.. 12:30కు శంకుస్థాపన స్థలానికి చేరుకున్న రాజన్‌నాథ్ సింగ్‌కు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు మరికొంతమంది బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కూడా శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చేరుకుని ప్రసంగించారు.ఇదిలా ఉంటే 10 ఏళ్ల క్రితమే రాడార్ సెంటర్ ఏర్పాటు ప్రక్రియను కేంద్రం ప్రారంభించినా.. బీఆర్ఎస్ హయాంలో అనుమతులన్నీ లభించినా స్థల కేటాయింపు వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. ఇక తాజాగా కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక దామగుండం ఫారెస్ట్ ఏరియాలో 2900 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో రాడార్ సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.జిల్లా పూడూర్ మండలంలో నేవీ రాడార్? ప్రాజెక్టు పనులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్? నాథ్? సింగ్ శంకుస్థాపన చేశారు?. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్?రెడ్డి, బండి సంజయ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,నావీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు (బుధవారం) మరోమారు ఢిల్లీకి వెళ్లనున్నారు. చాలాకాలంగా వాయిదా పడుతున్న రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ విషయాన్ని ఈసారి తేల్చుకునే వస్తారని సమాచారం. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలను హైకమాండ్‌తో చర్చిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.ఈసారి సీఎం పర్యటనలో క్యాబినెట్ విస్తరణ అంశం కొలిక్కి వస్తుందని భావిస్తున్న ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. ఇదే విషయమై అధిష్ఠానంతో చర్చించేందుకు రేవంత్‌రెడ్డి పలుమార్లు హస్తినకు వెళ్లినా పని కాలేదు.ఇటీవల జరిగిన హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు ముందే క్యాబినెట్‌ను విస్తరించాలని అనుకున్నారు. అయితే, హైకమాండ్ పెద్దలు ఆ ఎన్నికలపై దృష్టి పెట్టడంతో క్యాబినెట్ విస్తరణ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొంటున్న రేవంత్‌రెడ్డి.. అనంతరం పార్టీ పెద్దలతో సమావేశమై క్యాబినెట్ విస్తరణ అంశంపై చర్చించి జాబితాతో తిరిగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు."హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చా%స్త్ర%. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్ధాలు చెబుతున్నారు" అని సీఎం రేవంత్ విమర్శించారు.

## మీరే కదా బాబూ.. లిక్కర్ మాఫియా సూత్రధారి, పాత్రధారి

వైఎస్ జగన్ హెచ్చరించారు. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీని తీవ్రంగా తూర్పారబడుతూ సోమవారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు. అందులో వైఎస్ జగన్ ఏమన్నారంటే...

1 లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు అడ్డాగా రాష్ట్రం

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి మీరు కాదా చంద్రబాబుగారూ? అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రయివేటుకు, మీ వారికి అప్పగించాలన్న మీ నిర్ణయం అవినీతి కోసం వేసిన స్కెచ్ కాదా? మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటు చేసి షాపులను కొట్టేయడం నిజం కాదంటారా? రానున్న ఐదేళ్లలో పెద్ద మొత్తంలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లతో అమ్మి, మీరు అనుమతిచ్చిన డిస్టలరీల ద్వారా అమ్మకాలు భారీ స్థాయిలో పెంచేసి వేల కోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచిన మాట వాస్తవమే కదా?

2 వాటాలు వాస్తవం కాదా?

చంద్రబాబూ.. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లో ఎందుకు బెదిరింపులకు దిగారు? నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చింది? నీకింత.. నాకింత' అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా? మీరు ఇవన్నీ చేసిన తర్వాత నిర్ణయించిన ధరకే మద్యాన్ని అమ్ముతారా? ఇది ఓ ఫార్స్ కాదా? లైసెన్స్ ఫీజులతో పాటు కింద నుంచి మీ దాకా కమీషన్లు కోసం, మీ వారికి షాపులు ఇవ్వని పక్షంలో బదులుగా వాటాలు సమర్పించడం కోసం లిక్కర్ కొనుక్కున్న వారి జేబులు గుల్లచేయడానికి మీరంతా సిద్ధం అయినట్టే కదా? మీకు ఇంత.. వారికి ఇంత.. చొప్పున నచ్చిన రేట్లకు అమ్ముకోవడానికి సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా? దీనివల్ల తమ కుటుంబాల్లో చదువుల కోసం, ఇతర బాగోగుల కోసం ఖర్చు కావాల్సిన ప్రజల ఆదాయాలను మీ జేబుల్లోకి వేసుకోవడానికి పన్నిన అవినీతి పథకం కాదంటారా?

3 ఎమ్మార్పీపై రేట్లు పెంచేసి..

కొత్త పాలసీ వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రానీయకుండా, మీరు గండికొట్టారు. ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించి, దీని కోసం క్వాలిటీని తగ్గిస్తూ, ఇంకోవైపు అమ్మకాలు విపరీతంగా పెంచేసి, తద్వారా డిస్టిలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న 20 డిస్టలరీల్లో 14 మీ హయాంలో వచ్చినవే. వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. ఇంకోవైపు ఎమ్మార్పీ మీద నియంత్రణ తీసివేసి, మీ వారికి, మీ మాఫియాకు షాపులు అప్పగించి, అక్కడ కూడా మీకు ఇంత.. నాకు ఇంత.. అని ఎమ్మార్పీపైన రేట్లు పెంచి వసూలు చేయడం ప్రజల నడ్డి విరగ్గొట్టడం కాదా చంద్రబాబూ?

4 ఫక్తు లిక్కర్ వ్యాపారిలా చంద్రబాబు

ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై నియంత్రణ ఉంటుంది. అమ్మకం వేళలు కూడా నియంత్రణలో ఉంటాయి. దీనివల్ల మద్య నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తయినా పనిచేసినట్టవుతుంది. చంద్రబాబూ.. ఇప్పుడు మీ విధానం ద్వారా మీ సొంత ఆదాయం కోసం ఆ లక్ష్యానికి తూట్లు పొడిచినట్టే కదా? ఒక ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు కానీ.. రాష్ట్రానికి తండ్రి స్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడం లేదు? కారణం.. ఈ కొత్త పాలసీలో మీ సొంత లాభం ఉండబట్టే కదా?

లిక్కర్ పాలసీ గొప్పదే అయితే.. బెదిరింపులు ఎందుకు ?

5 నాడు ఏరులై పారించారు.. మళ్లీ ఇప్పుడు..

2014-19 మధ్య ఇదే మాదిరిగా రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారు. ప్రజల ఆరోగ్యాలను, కుటుంబాల పరిస్థితులను పణంగా పెట్టేలా లిక్కర్ పాలసీని తెచ్చి దాని మీద కాసులు ఏరుకున్నారు. అప్పట్లో మీ సిండికేట్లు బడి పక్కన, గుడి పక్కన బెల్టు షాపులు పెట్టిమరీ ప్రతి ఇంటికీ డోర్ డెలివరీ స్థాయికి పరిస్థితులను తీసుకెళ్లాయి. కాగితాల మీద కనిపించే దుకాణాలే కాకుండా, వాటికి అదనంగా పర్మిట్ రూమ్స్, దీనికి తోడుగా 43 వేల బెల్టు షాపులతో లిక్కర్ ఏరులై పారింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే అలాంటి దారుణ పరిస్థితులను కూకటి వేళ్లతో పెకలించింది. మద్యం దళారులకు, అందులోని రాజకీయ వ్యాపారులకు చెక్ పెట్టింది. దుకాణాల సంఖ్యను 4,380 నుంచి 2,934కు తగ్గించి మద్యం అమ్మకాలను నియంత్రించింది. అమ్మకాలు కేవలం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరిగేలా చేసింది. లాభాపేక్ష లేనందున పర్మిట్‌రూమ్స్, బెల్టు షాపులు.. ఇవన్నీ రద్దయ్యాయి. ఈ పద్ధతిని ఇప్పుడు ఎత్తి వేసి, దుకాణాల సంఖ్యను మళ్లీ పెంచి మొత్తం అన్నింటినీ మీ మనుషులకు అప్పగించారు. ఇక వీళ్లు ఏర్పాటు చేసే పర్మిట్‌రూమ్స్, బెల్టు షాపులకు లెక్కే లేదు. మళ్లీ రాష్ట్రాన్ని పూర్వపు దారుణ పరిస్థితులకు తీసుకెళ్తున్న మాట వాస్తవం కాదా చంద్రబాబూ..?

6 రోడ్డున పడ్డ 15 వేల మంది సంగతేంటి?

లక్షల సంఖ్యలో ఉద్యోగాలంటూ అబద్ధాల మీద, అబద్ధాలు చెప్పి రోజూ మీ మీడియాలో ఊదరగొట్టే మీరు.. మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేస్తున్న 15 వేల మంది ఒక్కసారిగా నిరుద్యోగులై రోడ్డున పడ్డారు. మరి, వీరి బాగోగుల సంగతేంటి చంద్రబాబూ?

7 సరిదిద్దుకోండి.. లేకుంటే ప్రజలు తిరగబడతారు

చంద్రబాబూ మీ అక్రమార్జన కోసం, మీకు, మీ వాళ్లకు అవినీతి డబ్బు సంపాదించడం కోసం మీరు అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరం. అక్కచెల్లెమ్మల ఉసురు, యువత ఉసురు, ఆరోగ్యం రూపేణా ప్రజల ఉసురు మీరు పోసుకున్నట్టే. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఇప్పటికే తిరోగమనం పట్టించారు. అవినీతే ధ్యేయంగా తెచ్చిన లిక్కర్ పాలసీతో రాష్ట్రాన్ని మరింత వెనక్కి లాగుతున్నారు. మీ చర్యలను వెంటనే సరిదిద్దుకోండి. లేకుంటే ప్రజలు తిరగబడతారు.

## ట్రంప్‌కు ఏదైనా జరిగితే వదలం



హ ా త్యా య ం త్నా ల ం జరిగాయి.ఈ ఘటనలతో ప్రస్తుత అమెరికా ప్రభుత్వం సైతం ఆందోళనలో ఉంది. అసలు దేశంలో ఏం జరుగుతోందో అర్థం చేసుకోలేకపోతోంది. బహుశా .. ట్రంప్‌పై హత్యాయత్నాల వెనుక ఇరాన్ ఉందేమో అనే అనుమానం ప్రస్తుత బైడెన్ ప్రభుత్వానికి వస్తోంది. అందుకే తాజాగా బైడెన్ సర్కారు ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర చేసినట్లు దర్యాప్తులో తేలినా.. దాన్ని యుద్ధాన్ని ప్రేరేపించే చర్యగానే పరిగణిస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వం ఓ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ట్రంప్‌పై హత్యాయత్నం ఘటనలను అమెరికా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటోందని తెలిపింది. ఇలాంటి విషయాల్లో అలర్ట్‌గా ఉండాలని ఇరాన్‌లోని అమెరికా ఉన్నతస్థాయి అధికారులకు కూడా బైడెన్ సర్కారు సూచనలు జారీ చేసిందని సమాచారం

## అమెరికాతో కీలక డీల్.. ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు భారత్ సంతకాలు



మంగళవారం భారత్ సంతకం చేసింది. ఈ డీల్ కింద మన ప్రభుత్వం మొత్తం 31 ఎంక్యూ9బీ డ్రోన్లను కొనుగోలు చేస్తోంది. వీటికి ప్రత్యేక క్షిపణులు, లేజర్ గైడెడ్ బాంబులను కూడా ఈ జనరల్ అటామిక్స్ సంస్థ సమకూర్చనుంది. ఈ మొత్తం 31 డ్రోన్లలో 15 నౌకాదళానికి, 8 సైన్యానికి, మిగిలినవి వాయుసేనకు కేటాయించనున్నారు. ఈ ఒప్పందం మొత్తం విలువ 3.5 బిలియన్ డాలర్లని తెలుస్తోంది.ఆగస్టులో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఆయన బృందానికి డ్రోన్ సామర్థ్యాలను ప్రదర్శించి చూపించారు. ఇప్పటికే పశ్చిమాసియా, అఫ్గాన్ సంక్షోభాల్లో ఈ డ్రోన్లను విరివిగా వాడారు. ముఖ్యంగా చైనాతో ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి ఉంచేందుకు ఇవి అవసరమని భారత్ భావిస్తోంది. చాలా ఎక్కువ ఎత్తులో విహరించగలిగే ఈ డ్రోన్లు ఏకబిగిన సుమారు 40 గంటలకుపైగా గాల్లో ఉండగలవు. ఇవి నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులను, 450 కిలోల బాంబులను మోసుకెళ్లగలవు. ఇప్పటికే భారత్‌లో వీటిల్లో మరోరకమైన సీగార్డియన్ డ్రోన్లను వినియోగిస్తోంది. వీటిని కూడా జనరల్ అటామిక్స్ నుంచి లీజ్‌పై భారత్ తీసుకొంది. ఈ ఏడాది జనవరిలో కాంట్రాక్టు ముగియగా.. మన నౌకాదళం మరో నాలుగేళ్లపాటు దీనిని పొడిగించింది.

## 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు భేటీ

చంద్రబాబు వారికి పలు అంశాలపై క్లాసులు ఇచ్చారు.ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని..ఎమ్మెల్యేలకు మరోసారి స్పష్టం చేయనున్నారు. ఇప్పటికే మద్యం షాపు యజమానులను బెదిరించిన.. పలువురు ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండాలని ఈ సమావేశంలో చర్చించనున్నారు.అలాగే త్వరలో రాష్ట్రంలో జరగబోయే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించి, ప్రస్తుత పరిస్థితులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి అడిగి తెలుసుకోనున్నారు. అలాగే దిశానిర్దేశం చేయనున్నారు. అలాగే పార్టీ వీక్‌గా ఉన్న ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించనున్నట్లు తెలుస్తుంది.

26 జిల్లాలకు ఇంచార్జ్ మంత్రులను నియమించిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పాలనా సౌలభ్యం కోసం 26 జిల్లాలకు ఇంచార్జ్ మంత్రులను నియమిస్తూ..ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. విజయనగరం-అనిత, శ్రీకాకుళం-కొండపల్లి శ్రీనివాస్ విశాఖ-బాలవీరాంజనేయస్వామి, అల్లూరి-సంధ్యారాణి, పార్వతీపురం మన్యం, కోనసీమ-అచ్చెన్నాయుడు, కర్నూలు, తూ.గో-నిమ్మల రామానాయుడు, అనకాపల్లి-కొల్లు రవీంద్ర, కాకినాడ-నారాయణ, %చీ=% జిల్లా-సత్యకుమార్, కృష్ణా-వాసంశెట్టి సుభాష్ పల్నాడు, ప.గో-గొట్టిపాటి రవికుమార్, ప్రకాశం-ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు-ఫరూఖ్, గుంటూరు-కందుల దుర్గేష్, బాపట్ల-పార్థసారథి, నంద్యాల-పయ్యావుల కేశవ్, శ్రీసత్యసాయి, తిరుపతి-అనగాని సత్యప్రసాద్, అనంతపురం-టీజీ భరత్, కడప-సవిత, అన్నమయ్య-బీసీ జనార్ధన్‌రెడ్డి, చిత్తూరు-రాంప్రసాద్‌రెడ్డి, ఏలూరు-నాదెండ్ల మనోహర్ లను నియమిస్తూ ప్రభుత్తం నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అవనున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యీలు, ఎమ్మెల్సీలతో సమావేశం అవనున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది.

హెచ్చరికలతో వెనక్కి తగ్గిన ఎమ్మెల్యేలు

మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. దీనిపై 'దుకాణం మాదే' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది.మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. "ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకొనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దు" అని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో ట్రెంచ్ పనులు ప్రారంభం



సర్పంచ్ సుర్ల చంద్రరావు

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 15:** రాష్ట్ర కూటమి ప్రభుత్వము అట్టహాసంగా నిర్వహిస్తున్న పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా అంతాడ పంచాయతీలో ఎన్ ఆర్ జి ఈ ఎస్ పథకంలో ట్రెంచ్ పనులను ప్రారంభించడం జరిగిందని వైఎస్ఆర్సీపి మండల నేత సర్పంచ్ సుర్ల చంద్ర రావు రావణా పల్లి ఎంపీటీసీ జడవాద సత్యవేణి తెలిపారు మండలంలో అంతాడ పంచాయతీలో చేపట్టబోయే ఎం ఆర్ జి ఈ ఎస్ పథకంలో పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎం ఆర్ జి ఈ ఎస్ పథకం ద్వారా ఎనిమిది లక్షల కుటుంబాలకు వంద రోజులు పని కల్పించాలని సంకల్పంతో నిర్ణయించిన ఈ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ట్రెంచ్ తవ్వకాలు చేపట్టడం వల్ల వివిధ రకాల తోటలకు ఎంతో ఉపయోగకరంగా ఉండటమే కాకుండా రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటాయని సర్పంచ్ చంద్ర రావు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి ప్రసాద్ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె పండుగ ప్రగతికి అండగా

**అల్లూరి జిల్లా, అరకువేలి,అక్టోబర్, 15,(అఖండ భూమి):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలము కితలంగి పంచాయితీ,పరళ గ్రామం లో అలగే కించుమండ పంచాయితీ కించుమండలో జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు,మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పబోతున్న పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు,అక్టోబర్ 14 తేదీన ఈ కార్యక్రమం ద్వారా జరుగుతున్న కార్యక్రమం లో బంగురు రామదాసు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ, 4వేల 500 కోట్ల నిధులతో చేపట్టిపోతున్న 30వేల000 పనులు 3000 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు నిర్మాణం 8 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని 25 000 గోకులాలు 10వేల 000 ఎకరాలలో నీటి సంరక్షణ ప్రతి పంచాయితీలో ప్రతి గ్రామానికి అభివృద్ధి చేకూర్చే విధానాల్లో ఒక మంచి అయిన సమృద్ధి అయినటువంటి సంకల్పముతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు,ఈరోజు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామానికి సిసి రోడ్లు,ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం,ప్రతి గ్రామానికి డ్రైనేజీ ప్రతి గ్రామానికి 500 కిలోమీటర్ల వరకు రోడ్లు బీట్రూడ్లు తదితర కార్యక్రమంలో కూడా చేపట్టడం జరుగుతుంది,కావున ఈ ఒక్క అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ప్రజలు వినియోగించుకొని మన గ్రామాన్ని మన పంచాయితీని అభివృద్ధి చేకూర్చుకొని విధంగా మనము లబ్ధి పొంది విధానాల్లో ఉండే విధంగా ఉండాలని జనసేన పార్టీ నాయకుడు, ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు తెలియపరిచారు,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు,గ్రామ సర్పంచ్ వరబోయిన సుబ్బారావు ఎంపిటిసి అభ్యర్థి తంబ్రిగూడ టిడిపి మండల అధ్యక్షులు సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ చిత్తంగి టిడిపి కించుమండ పంచాయితీ గ్రామ సర్పంచ్ బాబురావు కించుమండ పంచాయితీ కార్యదర్శి విజయ్ నరసయ్య, నాయకులు జనసేన పార్టీ మండల ఎనర్జీవస్ ఏపీవో మండల ఎంపీడీవో,గ్రామ పంచాయతీ కార్యదర్శి,విజయ్ అలాగే జనసేన పార్టీ వార్డు మెంబర్ బూర్జ ముచ్చలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మన వేపాడ మన నేస్తం ఆపన్న హస్తం

### అనారోగ్య వ్యక్తికి రూ 5వేల ఆర్థిక సహకారం

### హర్షం వ్యక్తం చేస్తున్న వేపాడ గ్రామస్తులు



**వేపాడ అక్టోబర్ 15 (అఖండభూమి):** మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన మన వేపాడ మన నేస్తం ట్రస్ట్ సభ్యులు ఏళ్ల తరబడి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. తాజాగా గ్రామానికి చెందిన గంపాన అప్పల నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు సుమారు 5వేల రూపాయలను సహకారంగా మంగళవారం బాధితుడి ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. మన వేపాడ మన నేస్తం ట్రస్ట్ సభ్యులు అందజేసిన ఆర్థిక సహకారం పట్ల బాధితుడి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## 18న జామిలో జరుగు పాడిరైతుల

## జిల్లా సధస్సు ను జయప్రదం చేయండి

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యకుడు చల్లా జగన్



**వేపాడ అక్టోబర్ 15 (అఖండభూమి):** వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడిపరిశ్రమ ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్న రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18న జామిలో జరగనున్న పాడి రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం ఎలా ఉన్నా పాడి పాడి పరిశ్రమ ఆధాయ వనరుగా చేసుకొని పాల ఉత్పత్తి చేస్తుండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ రూపంలో రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారన్నారు. అలాగే పశుపోషణకు అవసరం అయిన ధాణా ధరలు రోజు రోజుకి పెరగడం, కుటంబం అంతా పశుపోషణ లో ఉన్నా పాల సేకరణ ధర రైతులకు గిట్టుపాటు కాక పోవడం వలన పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని లీటర్ పాలుకు కనిష్ట ధరపై 10/-అదనంగా ఇవ్వాలని,ప్రభుత్వం లీటర్ పాలుకు సలహా ధర 8/- రూపాయలు ఇవ్వాలని,పశువులు అన్నిటికి ప్రభుత్వం ఉచితంగా భీమా చేయాలని, 75%రాయితీతో ఫీడ్ మందులు సరఫరా చేయాలని,పాల డైరీలన్నీ సహకారరంగంలోకి తేవాలని, అలాగే సిబ్బందికి ఉద్యోగభధ్ర కల్పించాలని,పాడి పాడిపశువులకు రుణాలు ఇవ్వాలన్న డిమాండ్లతో జామిలో జిల్లా సధస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సధస్సుకి పెద్ద ఎత్తున పాడి రైతులు హాజరు కావాలని ఆయన కోరారు

## అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు





**అమలాపురం అక్టోబర్ 15 (అఖండభూమి):** మాజీ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సంద ర్భంగా స్థానిక గడియారస్తంభం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.భారత అణు పితామహుడుగా మన్న నలు అందుకున్న అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం జిల్లా ధనుష్కోడి లో జన్మించారు.చిన్నతనంలో పేపర్ బాయ్ గా జీవితం ప్రారం భించిన ఆయన విద్య మీద ఉన్న మక్కువతో అంచెలంచె లుగా ఎదిగి భారత అణు పితామహుడు "మిస్సైల్ మాన్" గా వెలుగొందారు. ఆయన జన్మించిన నవంబర్ 15వ తారీఖు ప్రపంచ విద్యా ర్థుల దినోత్సవంగా జరుపుకుం టున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోకా వెంకట సుబ్బారావు, అరిగెల తేజ వెంకటేష్, ఎండి బషీర్, హుస్సేన్, డాక్టర్ రామకృష్ణ, ఫిరోజ్, కరీముల్లా బాబా, షరీఫ్, నవత అలీ, షఫీ, రఫీ, సాదఖ్ అలీ, వర్రె సూరిబాబు, నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ అడుగుజాడల్లో విద్యార్థులు పయనించాలి.ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు



**వేపాడ, అక్టోబర్ 15 (అఖండభూమి):** విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో పైనుంచి ఉన్నత శిఖరాలను అభిరోధించాలని ప్రధానోపాధ్యాయులు బీ.పీ.ఏ రాజు విద్యార్థులకు తెలిపారు. మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు అధ్యక్షతన పాఠశాల గణిత ఉపాధ్యాయులు రవి శంకర్ సారధ్యంలో మంగళవారం ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వకృత్వ వక్త్రత్వ పోటీలను నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.అనంతరం విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు రవిశంకర్ విద్యార్థులకు అరటిపళ్ళతో శుభతిది భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేపర్ బాయ్ ఉద్యోగం నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన తీరు నేటి తరం విద్యార్థులు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోవడానికి కృషి చేయండి అన్న కలాం మాటలు విద్యార్థులు అందరూ పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన శ్రీనివాసరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు జనసేన పార్టీ నాయకులు



**ఆలమూరు (అఖండ భూమి):** కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడైన రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామానికి చెందిన సయ్యపరాజు వెంకట శ్రీనివాసరాజుకి కొత్తపేట నియోజకవర్గంలోని పలువురు జనసేన పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీలో కీలకంగా వ్యవహరించే సయ్యపరాజు అందరివాడిగా నియోజకవర్గంలో పార్టీలో మంచి గుర్తింపు పొందారని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. సయ్యపరాజు శ్రీనివాసరాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జనసేన పార్టీ నాయకులు తోట స్వామి, సూరపురెడ్డి సత్య, సంగీత సుభాష్, సలాది జయప్రకాష్ నారాయణ(జెపి), కంఠంశెట్టి చంటి, దొంగ సుబ్బారావు, బొక్కా ఆదినారాయణ, కొత్తపల్లి నగేష్, తమ్మన భాస్కరరావు, తోట వెంకటేశ్వర్లు, గారపాటి శ్రీనివాస్ చౌదరి, పడాల అమ్మిరాజు, ముదునూరి సుబ్బరాజు, అనిల్ రాజు, అంబటి కిషోర్, పెద్దిరెడ్డి పట్టాభి, జాంపోలు నాగేశ్వరరావు, యర్రంశెట్టి సాయికిరణ్, చింతపల్లి సత్తిపండు, ఐడియా మూర్తి తదితరులు శ్రీనివాసరాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మా సర్టిఫికెట్లు మాకు ఇప్పించండి మహాప్రభో

### విద్యార్థిని తండ్రి సలభం సింహాచలం ఆవేదన

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 15:** కొయ్యూరు కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి చదివి ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న తమ కుమార్తె సర్టిఫికెట్లు ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారని విద్యార్థుల తండ్రి రోహిత, రూతు సలభం సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల నుండి సర్టిఫికెట్ల కోసం తిరుగుతున్న కేజీబీవీ పాఠశాలలో ఉండే సిబ్బంది నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ప్రిన్సిపాల్ ఫోన్ చేస్తే ఎటువంటి స్పందన లేదని అన్నారు. కళాశాలకు10వ తరగతి మార్క్ లిస్ట్ తీసుకు రమ్మంటున్నారని తమ పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం తమ పిల్లలను ఏ విధంగా తీసుకెళ్లాలో అర్థం కాలేదు అన్నారు ఇదే విధంగా తమ కుమార్తెలుతో పాటు అనేకమంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు చేపట్టి తమ పిల్లలకు సర్టిఫికెట్లు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తండ్రి సింహాచలం కోరారు

## నిర్దిష్ట అభ్యసన వైకల్యాలపై అవగాహన ర్యాలీ ( డిస్లెక్సియా )





**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 15(అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. విద్యార్థులు ఉపాధ్యాయులు. డిస్లెక్సియా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రత్యేక ఉపాధ్యాయుడు. తమ్మిల మాణిక్యం. హెచ్ఎం నాగభూషణం. పీవీ రమణ. జి రామ్ కుమార్. గార్ల సహాయ సహకారాలతో. విద్యార్థిని విద్యార్థులు.ర్యాలీ. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో నిర్దిష్ట అభ్యసన వైకల్యమును ఎలా అధిగమించాలి మరియు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దవచ్చునని ప్రత్యేక ఉపాధ్యాయులు తెలిపారు ఈ డిస్లెక్సియా . గూర్చి విద్యార్థులకు పిల్లలు తల్లిదండ్రులకు వివరించారు. అలాగే గొలుగొండ మండలం భవిత కేంద్రం లో ఈ ర్యాలీని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి అజీమత్. రాజబాబు. ఫిజియోథెరపిస్ట్ వెంకటలక్ష్మి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝూంకరమ్మ తల్లి పండగ



**జి మాడుగుల అక్టోబర్ 15.అఖండ భూమి:** మండలంలోని సింగర్బా పంచాయతీ లో ఝుంఖరమ్మ తల్లి పండగ మంగళవారం ఘనం గా నిర్వహించారు. సుమారు పదిహేను ఏళ్ళ తర్వాత నిర్వహిస్తున్న ఈ గ్రామ దేవత పండగకు చుట్టూ పక్కల గ్రామాల నుండి విశేష స్పందన లభించింది. గ్రామ దేవత కు ప్రత్యేక పూజలు చేసి భక్తులు తమ ముడుపులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి పెద్దబ్బాయి, వండ్లబు గణేష్ నాయుడు, నీలకంఠం లు పూజారులుగా వ్యవహరించారు.

## నూతన ఇంచార్జ్ గా ఆనం. రామనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎనిబేరా అనూష సర్పంచ్



**అక్టోబర్ 15 (అఖండభూమి):** దూపాడు గ్రామ పంచాయత్ త్రిపురాంతకం మండలం దుపాడు గ్రామం ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లా అభివృద్ధి పరచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు ఒక్క ఇంచార్జ్ మంత్రులను నియమించడం జరిగింది.మన ప్రకాశం జిల్లా నూతన ఇంచార్జ్ గా ఆనం రామనారాయణ రెడ్డిని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు. ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయత్

## రైతులు వ్యవసాయ యాంత్రికరణ పై అవగాహన కలిగి ఉండాలి



చింతపల్లి సబ్ డివిజన్ సహాయ సంచాలకులు జాహ్నవి



**కొయ్యూరు అల్లూరి జిల్లా అఖండ భూమి అక్టోబర్:** రైతులందరూ సకాలంలో సరైన పద్ధతులు పాటించాలని అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పై అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి సబ్ డివిజన్ సహాయ సంచాలకులు జాహ్నవి అన్నారు మంగళవారం మండలంలో గుమ్మడి వాని పాలెం గ్రామంలో పొలంబడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ సంచాలకులు జాహ్నవి మాట్లాడుతూ రైతులందరూ సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ యాంత్రికరణ గురించి అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు ఈ పంటలో ఏమైనా మార్పులు జరిగితే సోషల్ ఆడిట్ ద్వారా వాటిని సరి చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని అందరూ రైతులు ఉపయోగించుకోవాలన్నారు వరి జీడి పంటలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు అనంతరం మండల వ్యవసాయ అధికారి ఉమాదేవి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ గురించి వివరించారు రైతులు పంటను కాపాడుకోవడానికి సోలార్ ఫెన్సింగ్ మరియు రవిలో పంటలు పండించుకోవడానికి పశువులు పెడితే ఎక్కువగా ఉందని తెలిపారు డిఆర్సి వ్యవసాయ అధికారి విజయలక్ష్మి వరిలో సమగ్ర పంటలు యాజమాన్యం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి దుర్గాప్రసాద్ గ్రామ వ్యవసాయ సిబ్బంది రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు

## గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి



**అమలాపురం/ఆత్రేయపురం (అఖండ భూమి):** ఆత్రేయపురం మండల పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అందుకే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోం దని కొత్తపేట ఎమ్మెల్యే బండా రు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి,వసంతవాడ,తాడిపూడి,కట్టుంగ,ఆత్రేయపురం గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో సత్యానంద రావు పాల్గొన్నారు.ఆత్రేయ పురం గ్రామం కుమ్మరగూడెం లో 18 లక్షల రూపాయలతో అలాగే పెదపేటలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు.ఉచ్చిలి గ్రామం జంగా లపేటలో 20 లక్షల రూపాయ లతో నిర్మిస్తున్న శంకుస్థాపన వసంతవాడ గ్రామం ఎస్ సి కాలనీలో 17 లక్షల రూపాయ లతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన చేశారు. తాడి పూడి గ్రామంలో శెట్టిబలిజ ఏరియాలో 30 లక్షల రూపా యలతో నిర్మించనున్న సిమెం ట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన అలాగే కట్టుంగ గ్రామంలో 20 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు వద్ద నిర్మిస్తున్న సిమెం ట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ రోజు పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందని తెలిపారు.గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విల విలలాడాయని నేడు పండు గలా అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో ఈ అభి వృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయి లో గ్రామాల అభివృద్ధి చేస్తామ ని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగ న్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ లు, ఎం.పి.టి. సి.లు, జెడ్.పి.టి.సి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 16-10-2024

# పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 15 ( అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో గల పాత కృష్ణ దేవి పేట గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలలో. సీసీ రోడ్లు శంకుస్థాపనతో. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులలోనే అభివృద్ధి దిశగా పయనిస్తుందని గొలుగొండ మండలంలో. సుమారుగా రెండు కోట్ల 24 లక్షల రూపాయలు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ మండలానికి ఇవ్వడం జరిగిందని. రెండవ దఫాగా. (పేజ్. టు ) కింద. ఏడు కోట్ల రూపాయలు గొలుగొండ మండలానికి ప్రతిపాదనలు పంపితే సిసి రోడ్లు. స్మశానాలు.మంజూరు చేసి ఇస్తానని. శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారని. తారక వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ గజ్జలకు మన కుమారి. చోద్యం సర్పంచ్ ఆదపరెడ్డి గోపాలకృష్ణ. ఎన్ఆర్జిఎస్ ఏపీఓ కే సూర్య మనీ. కార్యదర్శి కిరణ్మయి. కూటమి సభ్యులు. దంపతులపూడి సహదేవుడు. ముచ్చల బుజ్జి. పాతాళ శంకర్రావు. గళ్ళ నూకరాజు. పాతాళ శివ. బొబ్బాది రమణ. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(అఖండ భూమి):** వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్. ఒ. ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్ కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (అఖండ భూమి):** 33,వ వార్డును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు.కామారెడ్డి పట్టణంలోని 33,వ వార్డును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ బుధవారం పరిశీలించారు. కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య, నీటి సమస్య, ఉందని తెలియజేయడంతో, వెంటనే స్పందించి దగ్గరుండి డ్రైనేజ్ క్లీనింగ్, చెత్తను, శుభ్రం చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్, ఎస్సై, పర్వేజ్, జవాన్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు

# దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనను జయప్రదం చేయండి

## సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 15,(అఖండ బూమి):** దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతంకై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుజాల్పూర్ లో పరిశుభ్ర చేసిన విద్యార్థులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (అఖండ భూమి):** కామారెడ్డి జిల్లా మండలం తుజాల్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత పచ్చదనం పరిశుభ్రత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్ పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆర్మూర్ విద్యుత్ శాఖ డిఈ నిర్మల్ కు బదిలీ

## ఎంఆర్ టీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ గా పోస్టింగ్..

## అవినీతి. ఆరోపణలే కారణమా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 15 (అఖండ భూమి):** ఆర్మూర్ డివిజనల్ ఇంజినీర్ గా పనిచేస్తున్న హరిచంద్ నాయక్ ఎట్టకేలకు నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఎం ఆర్ టి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పోస్టింగ్ ఇచ్చారు. ఈయన స్థానంలో నిజామాబాద్ ఎం ఆర్ టి లో పనిచేస్తున్న రాజేశ్వరరావుకు పోస్టింగ్ ఇచ్చారు. విద్యుత్ శాఖలో వివాదాస్పదంగా ఉన్న హరిచంద్ర నాయక్ పై గతంలో విజిలెన్స్ అధికారులు విచారణ జరిపిన చర్యలు తీసుకోలేదు. అవినీతి. ఆరోపణలు బదిలీకి కారణమైనట్టు తెలుస్తోంది.

# దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (అఖండ భూమి):** చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని రేపు అనగా 16వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశ బీడీ కంపెనీ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారా?నాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలి జిల్లాలో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ 16 నాడు సిరిసిల్లా రోడ్ లోని దేశ బీడీ కంపెనీ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ఈ ధర్నాకు హాజరై కార్మికుల పక్షాన నిలవాలని కోరుతున్నాం.

# ఇచ్చిన హామీలు విస్మరించిన,బెల్లంపల్లి శాసన సభ్యుడు,సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్





## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ డిమాండ్

**బెల్లంపల్లి అక్టోబర్ 15టఅఖండ భూమి:** బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ మంగళవారం రోజు ఆసుపత్రిని సందర్శించి మెడికల్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ. సెప్టెంబర్ 30 వరకు డాక్టర్లను నియమించి పూర్వ వైభవం తీసుకొస్తామన్న మాట ఏమైంది? గత మూడు నాలుగు దశాబ్దాల నాడు మెయిన్ ఏరియా ఆసుపత్రి తో పాటు ఐదు డిస్పెన్సరీలతో కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య చికిత్సలు అందించిన బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఈరోజు సింగరేణి యాజమాన్య సంస్కరణల్లో భాగంగా 200, పడకలుగా ఉన్న ఆసుపత్రి వార్డులన్నీ మూసివేసి ఎమర్జెన్సీ వార్డుని జనరల్ వార్డ్ గా చేసుకొని వైద్య సేవలు అందకుండా అవుటు పేషెంట్లను కూడా తక్కువగా చూపిస్తూ పూర్తిగా డిస్పెన్సరీ స్థాయికి దిగజార్చి రిటైర్డ్ కార్మికులకు ఇప్పుడు పని చేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు,వారి కుటుంబాలకు వైద్య సేవలు అందకుండా చేసే కుట్రలను బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులను నియమించాలని,అన్ని వార్డులు తెరవాలని, సరిపడినంత మంది పారామెడికల్ సిబ్బందిని నియమించాలని స్పెషలిస్ట్ డాక్టర్లను వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పరిరక్షణ కమిటీ ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా,బెల్లంపల్లి శాసనసభ్యులు,వారి చొరవతో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్,ఆగస్టులో సందర్శించిన సందర్భంగా పరిరక్షణ కమిటీతో చర్చించి సెప్టెంబర్ 30 వరకు అవసరమైన సిబ్బంది నియమించి పూర్వ వైభవం తీసుకొస్తామని,ఎమ్మెల్యే, సమక్షంలోహామీ ఇచ్చారు. అక్టోబర్ వచ్చిన అతి గతి లేని పరిస్థితి,కనీసము బిపి షుగర్ లాంటి జబ్బులకు కూడా మందు గోలిలు ఇవ్వలేనటువంటి పరిస్థితికి సింగరేణి యాజమాన్యం ఆసుపత్రిని దిగజార్చిందని యూనియన్ నాయకులు మండిపడ్డారు.బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కోసం పోరాటంలో పాల్గొనాలని సింగరేణి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో, ఎం.డి చాంద్ పాషా,టి.మణి రామ్ సింగ్,ఎ.మహేందర్,నీరటి. రాజన్న,గోగర్ల శంకర్,బొల్లు.మల్లయ్య, శ్రీనివాసరాజు,తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లను సంబంధిత సిబ్బందిని నియమించి అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలి

# కేంద్రాలను పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (అఖండ భూమి):** సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ఆంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తు లను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట,పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గది ని పరిశీలించారు. భోజనానికీ ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి తిమింగలం

## ఉపాధి పనికి రాకుండానే కూలి మచ్చరలు

## ఉపాధి హామీ పథకంలో లక్షల్లో నగదు దోపిడి

## ప్రభుత్వానికే కళ్ళకు గంతలు

## గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఆడిట్

## సచివాలయాలకే పరిమితమైన ఆడిట్ సిబ్బంది



**బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 15 (అఖండ భూమి) :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలోని 2023 లో జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన ఆడిట్ ను అధికారులు గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు గత వైసిపి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన టి ఏ వెంకటేశ్వరరావు ఇప్పుడు జరుగుతున్న ఆడిట్లో తన అవినీతి తప్పులు కప్పిపుచ్చుకునేందుకు గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు తో ఆడిట్ విచారణ జరుగుతున్న అధికారులకు పెద్ద మొత్తంలో ఆశ చూపిస్తున్నారు అని కనీసం ఒక్కొక్క ఫీల్డ్ ఆఫీసర్ దగ్గర నుండి 20వేల నుంచి 40 వేల వరకు చెల్లించాలని లేనిచోజి పెద్ద ఎత్తున రికవరీ చేయవలసి వస్తుందని బెదిరిస్తున్నారు అంటూ లక్షల్లో జరిగిన అవినీతి నుండి బయట పడేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లను పాములుగా వాడుకుంటు ఆడిట్ కు వచ్చిన అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలించకుండా సచివాలయాలకి పరిమిత అయ్యేలా చేశారని మొక్కుబడిగా తూతూ మంత్రంగా జరిపి డబ్బులు వసూలు చేస్తున్నారు అని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు ఈనెల 16 నా అనగా ఈరోజు బుధవారం మండల స్థాయిలో జరిగే మండల సమావేశం కూడా గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించడం విశేషం గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని పనులు సక్రమంగా జరిగిన కూడా ఈ అవినీతి తిమింగలం వదలటం లేదని తమ చేతి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు గత ప్రభుత్వంలో మండల స్థాయిలో ప్రజాప్రతినిధిగా ఉన్న మేజర్ పంచాయతీ చందోలు గ్రామంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ప్రజా ప్రతినిధి ప్రోత్బలంతో టి ఏ వెంకటేశ్వరరావు ఇస్తాను సారంగా ఉపాధి హామీ కూలీలు పనికి రాకుండానే ప్రజా ప్రతినిధి బంధువులకు దొంగ హాజరు నిర్వహించి అవినీతికి పాల్పడ్డారు అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఉపాధి హామీ కూలీలు హైదరాబాదు పరిసర ప్రాంతాల్లో ఉన్న పనికి రాకుండానే దొంగ హాజరు నిర్వహించి ఉపాధి హామీ కూలీల దగ్గర నుండి ఒక్కొక్క కూలి వద్ద నుండి వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేశారని కూలీలు ఆరోపిస్తున్నారు దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్నట్లు చందనంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తమకు అనుకూలంగా మార్చేసుకుని ప్రభుత్వ నగదును దోచుకుని ప్రభుత్వానికి కళ్లకు గంతలు కట్టి లక్షల్లో నగదు దోచేశారు ఇంత జరుగుతున్న ఏపీవో సుభాషిని కళ్ళకు ఇలాంటివి ఏమి కనిపించవా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇంటి దొంగలకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు ఈ అవినీతి తిమింగలానికి మండల కేంద్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్ పూర్తి సహకారాన్ని అందిస్తూ నగదు వసూలు చేసే బాధ్యతలు చేపట్టాలని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామాల్లో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా అక్రమంగా దోచుకున్న లక్షల్లో ఉన్న నగదును తిరిగి రికవరీ చేసి ప్రభుత్వానికి చెల్లించాలని మండల ప్రజలు కోరుతున్నారు

# అభివృద్ధి మా ప్రభుత్వం యొక్క విధానం

## అయితాబత్తుల ఆనందరావు





**అల్లవరం అక్టోబర్ 15 (అఖండభూమి):** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం గ్రామా ల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం. కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్యే కంగా ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమానికి అల్లవరం మండలంలో పలు గ్రామాలు కు ముఖ్య అతిథిగా విచ్చేసిన కూటమి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సిమెంట్ రోడ్ లు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, మండలం టీడీపీ నాయకులు, ఎంపీపీ ఇళ్ల శేషారావు, మండల జనసేన నాయకులు, గ్రామ సర్పంచ్ లు, మండలం టీడీపీ నాయకులు ముత్యాల బాబీ, తుమ్మలపల్లి సర్పంచ్ వడ్డీ సుభాషిణి, దాట్ల గోపి రాజు, వేగిరాజు వెంకట రాజు, కె .వీరబాబు,ఎంపీ.టీసీ.లు, మండల ప్రభుత్వం ఉద్యోగస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## పైల్స్ తో బాధపడే వారికి ముల్లంగి దివ్య ఔషధం



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 15. (అఖండ భూమి ):** ముల్లంగిలో రాఫ్నిన్, గ్లూకోసీలినెట్స్, విటమిన్ -సీ వంటి మేటాబోలైట్స్ ఉంటాయి. ఇవి పైల్స్ వల్ల కలిగే వాపు, నొప్పి నుంచి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడతాయి. ముల్లంగిని తీసుకోవడం వల్ల పైల్స్లో దురద, నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పైల్స్ ఉన్న వారు ముల్లంగి ఆకులను ఎండ బెట్టి దానిని పొడి చేయాలి. ఈ ఆకులను పొడిని రెండు చెంచాల చొప్పున రోజుకు రెండు సార్లు తీసుకొంటే పైల్స్ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

## డాక్టర్ ఏ. పీ.జే అబ్దుల్ కలాం జయంతి



**సూర్యాపేట, అక్టోబర్ 15,(అఖండ బూమి):** సూర్యాపేట జిల్లా,ఆత్మకూరు మండలం (ఎస్ ), నేమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, దార పాండయ్య సార్ గారు ఆధ్వర్యంలో ఈరోజు నేమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ ఏ. పీ.జే అబ్దుల్ కలాం జయంతిని, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, దార పాండయ్య గారు మాట్లాడుతూ, డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం, రామేశ్వరంలో 1931 ఆగస్టు 15వ, తేదీన జన్మించడం జరిగింది. డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్త. ఇంజనీరింగ్ మరియు భారతదేశానికి 11వ,రాష్ట్రపతి. ఆయనను మీ సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా, పిలుస్తారు. అతని పుట్టిన రోజును ప్రతి సంవత్సరం, అక్టోబర్ 15న డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతి మరియు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం. ఆయన చేసిన గొప్ప పనికి, భారతరత్న పద్మభూషణ్, పద్మవిభూషణ్ మొదలైన బిరుదులతో సత్కరించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో ఏ జీ ఎం సి వెంకటేశ్వర్లు గారు మరియు ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ సిహెచ్ గోవర్ధన్ గారు మరియు సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యదర్శి హమీద్ ఖాన్ ,నాగార్జున, లక్ష్మయ్య, దశరథ, మహేష్ ,నరేష్,సునిత, మమత, సరిత, మరియా, శ్రీధర్, కొప్పు అంజయ్య, తదితరులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అంతు చూస్తానని చెప్పుకుంటున్న (ఆ) పెద్దమనిషి

నిజాలను నిర్భయంగా రాస్తే అంతు చూస్తాడా..?

పత్రికకు నిజాలను రాసే స్వేచ్ఛ లేదా..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 15 (అఖండ భూమి):** ఆర్మూర్ గత నెల 25న. ఓ పెద్దమనిషి అర్థరాత్రి హంగామా సృష్టించిన వరుస కథనాలు అఖండ భూమి సంచలన దినపత్రికలో రావడం సంచలనం సృష్టించింది. నిజాన్ని నిర్భయంగా రాసిన అఖండ భూమి రిపోర్టర్ అంతు చూస్తానని (ఆ) పెద్దమనిషి బాహాటంగా చెప్పుకుంటున్నట్లు తెలిసింది..? చేసిందే తప్పు ఆపై సంగతి చూస్తానని చెప్పుకుంటున్న వైనంపై పలువురు (ఆ) పెద్దమనిషిపై గరమవుతున్నారు. నిజాలను నిర్భయంగా రాస్తే అంతు చూస్తానని భయం పట్టుకున్న ఆ పెద్దమనిషి చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు.

### హిందూ దేవాలయాలపై దాడులు

## చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**సూర్యాపేట, అక్టోబర్ 15,(అఖండ బూమి):** హిందూ దేవి దేవతలపై గత కొద్ది రోజులుగా జరుగుతున్నటువంటి అపచారాలను దాడులను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చింది. మంగళవారం నాడు స్థానిక కనకదుర్గ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ధళ్ మరియు వివిధ ధార్మిక సంస్థల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా దేవీ నవరాత్రుల ఉత్సవాలలో సందర్భంగా ఇలాంటి అపచారాలకు పాల్పడడం చాలా హేయమైన చర్యగా పేర్కొన్నారు. ముఖ్యంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో దుర్గామాత, సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహాలపై పై జరిగిన దాడులు హిందువులందరినీ ఎంతో ఆవేదన కలిగించిందని తెలియజేశారు. ఈ దాడుల్లో పాల్గొన్న వారిని గుర్తించినప్పటికీ వారికి మానసిక స్థితి సరిగా లేదని ఇతరత్రా కారణాలు చెబుతూ శిక్ష నుండి తప్పించే విధంగా చేయడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే సంఘటిత శక్తి ద్వారా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బజరంగ్ ధళ్ జిల్లా అధ్యక్షులు పసునూరి దినేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు, తొఁణుకునూరు సంతోష్, పర్వతం శ్రీధర్, బిల్లా కేశవులు,వడ్డానం కిరణ్, బైరు విజయ కృష్ణ,కంది బండ సూరయ్య, తండు సతీష్,పున్నం సందీప్, మహంకాళి సోమయ్య, మడిపల్లి తేజ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి...



**అక్టోబర్ 15 (అఖండభూమి):** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమము స్పెషలాఫీస్తారు బారునిషా బేగం, మండల అభివృద్ధి అధికారి ఫజల్ రహిమాన్ లా ఆధ్వర్యంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బేతంచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలతో పాటు, పట్టణ ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## 17వ తేదీ వాల్మీకి మహర్షి జయంతిని విజయవంతం చేయండి

వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలి అని



**అక్టోబర్ 15 (అఖండభూమి):** బేతంచర్ల పట్టణం నందు వాల్మీకి నాయకులు బుగ్గనిపల్లె రాముడు పుట్టపాశం వెంకటేష్,టైలర్ రాముడు ముద్దవరం భూపాల్, సాములు, మాధవ కృష్ణ చంద్ర, నాగరాజ్ లు మంగళవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి ని మండలంలోని అన్ని గ్రామాల్లో వాల్మీకి సోదరులు ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు ఇపుడే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతిని జరపాలని ఆదేశాల జారీ చేసింది కావున ఆయా గ్రామాల్లోని వాల్మీకి సోదరులు అందరూ కలిసికట్టుగా జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మహేంద్ర,రామకృష్ణ,చల్ల మద్దిలేటి స్వామి పాల్గొన్నారు

## ఈనెల 15 నుండి పూర్తిస్థాయి లో ఇసుక. జిల్లా కలెక్టర్



**అమలాపురం అక్టోబర్ 15 (అఖండభూమి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు న్న ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని (ఈ నెల 15) బుధవారం నుండి పూర్తిస్థాయి లో డిమాండ్ సప్లై లకు కను గుణంగా అత్యంత పారదర్శ కంగా ఎటువంటి అపోహలకు ప్రతికూల వార్తలకు తావు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ గనులు భూగ ర్భశాఖ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు సూచించారు.మంగళవారం ముఖ్య కార్యదర్శి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నూతన ఉచిత ఇసుక నిర్వహణ విధాన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాల వారీగా ఇసుక రీచ్ లు అందుబాటు ఓపెన్ రీచ్ లలో ఇసుక లభ్యత,ఏజె న్సీల ఎంపిక ఆఫ్లైన్ ఆన్లైన్ బుకింగ్ ఇసుక త్రవ్వకాలు, స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్ విధానం శిక్షణ కార్యక్రమాలు స్టాక్ యార్డులలో ఇసుక లభ్యత, మానవ వనరులు సిద్ధం చేయ డం మాన్యువల్ సెమీ మేకనైజ్డ్ గా ఓపెన్ రీచ్ లలో ఇసుక లభ్యత వంటి ప్రక్రియలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడు తూ బుధవారం నుండి పూర్తి స్థాయిలో భవన నిర్మాణ రంగా లకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సర్వసన్న ద్ధం కావాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఓపెన్ రీచ్ లలో ఇసుక పూర్తిస్థాయిలో తవ్వకాల నిర్వ హించేందుకు చర్యలు చేపట్టా లని ఆదేశించారు. నదులలో నీటి ప్రవాహం తగ్గే అవకాశం ఉన్నచోట్ల స్టాక్ యార్డులను ఓపెన్ రీచ్ లను అందుబాటు లోకి తేవాలని సూచించారు. జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని పగ డ్బందీగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ పరివేక్షణలో నిర్వహిం చాలని ఆదేశించారు.మొబైల్ అప్లికేషన్ వాహనాల కేటాయిం పు, ఆఫ్ లైన్ కేటాయింపులు సమగ్రంగా చేపడుతూ వాహ నాల కేటాయింపులో ఇసుక లోడింగ్ తరలింపులో ఎటు వంటి జాప్యాలకు ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినియోగదారుల లొకేషన్లో క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ పేమెంట్లు, పిఓఎస్ ప్రింటింగ్, ఆఫ్ లైన్ అండ్ ఆన్లైన్ బుకింగ్ సమగ్రంగా చేపట్టాలన్నారు. బల్క్ ఇసుక కేటాయింపులపై జిల్లా జాయింట్ కలెక్టర్లు అప్రూవల్ పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. రోజువారి సప్లై కనుగుణంగా డిమాండ్ ఉండేలా బుకింగ్ పర్యవేక్షణ వ్యవస్థ ఉండాల న్నారు.నీటి ప్రవాహం తగ్గిన పిదప త్వరలో ప్రారంభించే రీచులకు సంబంధించి బోట్ మెన్ సొసైటీలు ఏజెన్సీలను నియమించుకోవాలని సూచిం చారు. భవన నిర్మాణ రంగానికి ఎటువంటి కొరత లేకుండా ఉచిత ఇసుక నిర్వహణ విధానం ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇసుక రీచుల లో నీటి ప్రవాహం ఉందని త్వరలో తగ్గుతుందని ఈ లోపుగా ఈ ఇసుక ర్యాంపులు తదితర ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్,జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి గిరిజన ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి







**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 15:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి కొణిదెల.పవన్ కళ్యాణ్ సంకల్పంతో ,రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పండగ ప్రగతికి అండగా అనే కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం కుమ్మరి పుట్టు గ్రామం పరిధిలో, మంగళవారం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఉమ్మడి పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి విశాఖపట్నం జిల్లా రూరల్ జనసేన పార్టీ కార్యదర్శి ఉల్లి సీతారాం తెలిపారు... అక్టోబర్ 14 నుండి 20 వ వరకు జరిగే గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు.. మొదటి సారిగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి జరగడం మొదటి సారి అని అన్నారు... అలాగే వివిధ గ్రామాల్లో శంకుస్థాపన చెయ్యడం జరిగిందని తెలిపారు...పాడేరు మండలం,ముంచంగి పుట్టు పంచాయతీ, కవురాయి గ్రామాల్లో 8లక్షలు సీసీ రోడ్ల కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.. పాడేరు మండలం గుత్తుల పుట్టు పంచాయతీ డబ్బాపుట్టు గ్రామంలో గ్రామ అభివృద్ధికి 7లక్షలు అని తెలిపారు...అలాగే గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని ఫోటో అలాగే చంద్రబాబు నాయుడు ఫోటో పవన్ కళ్యాణ్ ఫోటో ఉండవలసిందే అని జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు... జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిపల్లె పండుగ వారోత్సవాలు గిరిజన ప్రాంత అభివృద్ది చాలా ప్రత్యేకమైందని అన్నారు... అలాగే ఉచిత హామీలతో లభామేంటి అని, రాష్ట్రం అభివృద్ది అవ్వడం ముఖ్యమని తెలియజేశారు...అలాగే అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలకు సులభంగా దొరికిన అస్త్రం ఉచితం అని ఏదేశమైనా ప్రాజెక్టులు రోడ్ల నిర్మాణం, ఉపాధి పోత్యాకాలకు వంటివి ప్రకటించాలని తెలిపారు... గత వైసీపి ప్రభుత్వం కరెంట్ ఫ్రీ ఆనేటి విధంగా అకౌంట్లోకి డబ్బులు బదిలీతో రాష్ట్ర ఖజానాలు ఖాళీ అవ్వడం రాష్ట్ర ప్రజలు చూస్తూనే ఉన్నారని అన్నారు రాష్ట్రాన్ని అంధకారంలోకి వెళ్లడానికి కారణం వైసీపి ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రాన్ని మంచి దారిలో పెట్టుకోవడం మన గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో అవసరం అన్నారు...అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలలలోనే గ్రామాలు అభివృద్ది చెందడం చాలా ఆనందంగా వుంది అని తెలిపారు ... గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజిలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కూటమి నాయకులలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు... కూటమి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా నిజమైన గ్రామ అభివృద్ధికి కృషి చేసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనం రుణపడి ఉండాలని అలాగే గిరిజన ప్రాంత అభివృద్ధికి మనం అందరం ఐకమత్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర నాగరాజు, బుర్ర విజయ రాణి,జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు, నందోలి.మురళీ కృష్ణ, జనసేన పార్టీ వీరమహిళ అధికార ప్రతినిధి బొనుకుల. దివ్యలత జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్ సీనియర్ నాయకులు పాంగి.శివాజీ, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్,మండల నాయకులు ముదిలి. సుబ్బారావు, టీడీపీ నాయకులు, దపోటి. వెంకట రమణ, కిండంగి. సర్పంచ్. డుంబేరి.విశ్వనాధం, రేగం. కొండబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి.

ఎర్ర అఖిల్ కుమార్ పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి



**సూర్యాపేట, అక్టోబర్ 15,(అఖండ బూమి):** రాష్ట్రంలో గత మూడు ఏళ్ళ నుండి 8వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం త్వరలో చూపాలని పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్ లో పీడీఎస్యు అధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ. గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుంది అన్నారు. గత మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే కొన్ని ప్రవేశ పరీక్షలు పూర్తయి పై చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారని అన్నారు. ఒకపక్క విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే,మరోవైపు ఆయా కళాశాల యాజమాన్యాలు అప్పులతో కళాశాల నడిపిస్తున్నాయని అన్నారు. జీతాలు చెల్లించలేమని సోమవారం నుండి కళాశాల బందుకు పిలుపునిచ్చారు అన్నారు. దీనిపై ప్రభుత్వం యాజమాన్యంతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ మరియు పీజీ కళాశాల కంటే ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారని, ప్రభుత్వ మొండి వైఖరి వలన వారు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు.విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం చేస్తునే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నీరుగార్చే ప్రయత్నం ప్రభుత్వం చేయడం దారుణం అన్నారు.కాబట్టి తక్షణమే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి,నగేష్, వివేక్,సన్నీ, కుమారి, సాయి రామ్,రేణుక, పూజ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలలో గెలుపొందినవారికి





బహుమతులు అందించిన రైల్వే ఇన్స్టిట్యూట్ చైర్మన్



**బెల్లంపల్లి అక్టోబర్ 15టఅఖండ భూమి :**స్వచత పక్వాడ కాంపెయిన్ - 2024 కార్యక్రమంలో భాగంగా రైల్వే ఇన్స్టిట్యూట్ బెల్లంపల్లిలో డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో విజేతలుగా నిలిచిన రైల్వే ఎంప్లాయిస్ పిల్లలకి రైల్వే ఇన్స్టిట్యూట్ చైర్మన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ (ఏ.డెన్)ఏ.గోపి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇందులో విజేతలుగా గెలిచిన వారికి చైర్మన్ అభినందనలు తెలిపారు.ఈ పోటీలో 20 మంది పాల్గొనడం జరిగింది. రైల్వేస్టేట్ చైర్మన్ మొదటి ముగ్గురి విజేతలను ఎంపిక చేశారు.మొదటి బహుమతి ఒద్ది శ్రేయన్ష్,రెండవ బహుమతి ఎస్.రిషిక,మూడవ బహుమతి ఎన్.లక్కీ,ఇంకా ఈ కార్యక్రమంలో సిఎండబ్ల్యూ ఎస్ఎస్సి శ్యామ్,జి.అరుణ్ (సి%ఒ%డబ్ల్యూ ఎస్ఎస్ఈ) రైల్వే ఇన్స్టిట్యూట్ బెల్లంపల్లి సెక్రటరీ ఒద్ది రమేష్,ట్రెజరర్ పప్పు కుమార్ యాదవ్, మెంబర్ గోపరాజు రమేష్,ఎస్ సిఆర్ఎంయూ బెల్లంపల్లి చైర్మన్ నాగరాజు,సెక్రటరీ జి. సాంబశివుడు,మిగిలిన రైల్వే కార్మికులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైల్వే కార్మికుల పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు...

# పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు




**ఎస్ రాయవరం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 15:** మండలంలో గల వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మరియు మండల ప్రజా పరిషత్ పాఠశాలలను పిఆర్టియు నాయకులు సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. మరి ముఖ్యంగా జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ఉపాధ్యాయులు అందరూ కోరడం జరిగింది. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి , వాటిని పరిష్కరించడానికి పి ఆర్ టి యు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్ రాయవరం మండల పి ఆర్ టి యు అధ్యక్షులు భద్ర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను అన్ని పాఠశాలకు పి ఆర్ టి యు బృందం వారు అందించి జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదె శ్రీనివాసులు నాయుడు ని గెలిపించాలని పిఆర్టియు బృందం వారు ఉపాధ్యాయులను కోరారు. పి ఆర్ టి యు సభ్యత్వానికి అనూహ్య స్పందన రావడం ఎంతో శుభ పరిణామం ఆనందదాయకమని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రామారావు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చక్రవర్తి ప్రసాద్ ,సమన్వయకర్త సత్యనారాయణ కోశాధికారి జాన్ సామ్యూల్ రాజ్, జిల్లా కౌన్సిలర్ రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

# ప్రపంచ అంధుల ఆసరా దినోత్సవం




**ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 15:** మండలంలో యస్ రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ అంధుల ఆసరా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఎం.ఎస్.వి. కె.బాలాజీ ఆదేశాలు మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ మరియు నేత్ర తనిఖీ నిపుణులు బి.వెంకటరావు ఆధ్వర్యంలో 1.నేత్ర దానం చేయండి...ఇంకో ఇద్దరికీ చూపు నివ్వండి: 2. నేత్ర దానం ..మహా దానం అనే నినాదాలు తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.డి.పి.క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ,స్టాఫ్ నర్సు వెంకట్ , ఫార్మసిస్ట్ రీటా రత్నం , ల్యాబ్ టెక్నీషియన్ ఇందల హరి నాథ్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై. అనుషా,హెల్త్ సెక్రటరీ ఎం.రాజేశ్వరి , ఆఫీసు అసిస్టెంట్ ఎస్.డి. భాషా ,ఇతర ఆసుపత్రి సిబ్బంది, కంటి ఆపరేషన్ లు చేసుకున్న పేషెంట్లు పాల్గొన్నారు.అలాగే ఇంతకు ముందు తనిఖీ చేయించుకున్న కొందరు పేషంట్స్ కు కళ్లద్దాలు పంపిణీ చేశారు.

# వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలి...



**పత్తికొండ అక్టోబర్ 15 అఖండ భూమి :** 17వ తేదీ జరగనున్న వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలని కోరుతూ పత్తికొండ పట్టణంలోని పాత పేటలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయ కమిటీ చైర్మన్ రామాంజనేయులు కోశాధికారి టైలర్ రంగ న్న పిలుపునిచ్చారు.మంగళవారం పాతపే టలోని వాల్మీకి దేవాలయ ప్రాంగణంలో వా ల్మీకి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ జరిగే వాల్మీకి జయంతి ఉత్సవా లకు వాల్మీకులు కుటుంబ సభ్యులతో వచ్చి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు సహకరించి మన వాల్మీకుల ఐక మత్యాన్ని చాటి చెప్పాలని సంఘం నాయ కులు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించి ఘనంగా నిర్వహించేందుకు ప్రభు త్వం సంసిద్ధం అయిందని తెలిపారు. అలా గే వాల్మీకి మహర్షి దేవాలయం నందు 17వ తేదీ తేదీ ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ, 8:30 గంటలకు పంచామృతాభిషే కం,8గ45 నిమిషాలకు మహా మంగళ హా రతి, తొమ్మిది గంటలకు స్వామివారికి ప్రత్యే క పూజలు,తీర్థ ప్రసాదాలు,వితరణము,వం టి కార్యక్రమాలు జరుగుతాయని,అలాగే మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్య క్రమం ఉంటుందని సాయంత్రం నాలుగు గం టల నుండి పాతపేటలోని వాల్మీకి దేవాల యం నుండి పట్టణంలో భారీ ఊరేగింపు కా ర్యక్రమం ఉంటుందని కావున తాలూకాలో ని వాల్మీకి సోదరులందరూ హాజరై వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలని పాతపే ట వాల్మీకి దేవాలయ కమిటీ సభ్యులు తె లుపుతున్నామన్నారు !!జై జై వాల్మీకి మహ ర్షి వాల్మీకి.!!..ఈ కార్యక్రమంలో వాల్మీకి సం ఘం నాయకులు మసాలా వీరేష్, మద్దిలే టి, కొత్తూరు లక్ష్మన్న, కాంట్రాక్ట్ వీరేష్, పుచ్చ కాయల మాడ వీరశేఖర్, కాశన్న, చిన్న నా గన్న, తిరుపాల్, గంప అయ్యన్న, రంగన్న, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీవో భరత్ నాయక్



**పత్తికొండ అక్టోబర్15అఖండ భూమి :** పత్తి కొండ రెవెన్యూ డివిజన్ అధికారిగా భరత్ నాయక్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కె ఈ.శ్యామ్ కుమార్ ను మంగళవారం స్థాని క తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు బొకే సమర్పించి మర్యాదపూర్వకం గా కలిశారు.అనంతరం వారు మాట్లాడు తూ పత్తికొండ రెవెన్యూ డివిజన్లో ఉన్న ప్ర జలకు రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందు లు రాకుండా విధులు సక్రమంగా నిర్వహిస్తా మని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఆర్వో కే సులు కూడా త్వరగా పూర్తి చేసి రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆర్డీవో తెలియజేశారు

# పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి





**క్రిష్ణగిరి అక్టోబర్-15( అఖండ భూమి ):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ పథకం తో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు అన్నారు. మంగళవారం మండలంలోని టి గోకులపాడు తొగర్చేడు రామకృష్ణాపురం గ్రామాలలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాం బాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వారి కుటుంబ సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క మండలాన్ని ఎంచుకొని దోచుకున్నారని విమర్శించారు. పత్తికొండ నియోజకవర్గ%శీ% లో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామన్నారు. నేడు గ్రామాల్లో భూమి పూజ చేస్తున్న సిసి రోడ్లు సంక్రాంతి లోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామని, ప్రతి పల్లె అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సర్పంచుల నిధులను సైతం తన పథకాలకు వాడుకొని సర్పంచులు గ్రామాల్లో వీధిలైట్లు సైతం వేయలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్లు ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు అందించారని అదేవిధంగా పేద ప్రజల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ప్రారంభించారని నిరుద్యోగులకు మెగా డీఎస్సీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి కర్నూలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అలంకొండ నబి సాహెబ్, లీగల్ సెల్ కార్యదర్శి ప్రసాద్, ఎంపీడీవో మోహన్ కుమార్, పి ఆర్ ఏ ఈ జాకీర్ హుస్సేన్, ఏపీవో నాగ సులోచన, సర్పంచులు రామాంజనేయులు, వరలక్ష్మి, టిడిపి నాయకులు శివ రాముడు, దామోదర్ నాయుడు, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ది అలుపెరగని పోరాటం

### ఉద్యమాలతోనే వర్గీకరణ సాదింపు

### వర్గీకరణనే మా చిరుకాలవాంఛా కోరిక




**పత్తికొండ అక్టోబర్ 15 అఖండ భూమి:** మా దిగల ఉపకులాల కోసం 30 సంవత్సరాలు గా అలుపెరగని పోరాటం మందకృష్ణ మాది గకే సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధి కార ప్రతినిధి దండు రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక కన్యక పరమేశ్వరి క ళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించా రు.ఈ సమావేశానికి ఎమ్.ఎస్.పి జిల్లా అ ధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఎంఆర్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దండు రామ కృష్ణ,ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్,హాజరై వారు మాట్లాడుతూ దేశం లో మాదిగలు వెనకబడి సమయంలో మం దకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఒక మారుమూల ప్రాంతంలో ఉద్రీకరణ చే సి ప్రతి గ్రామంలో నేను మాదిగను అని చె ప్పుకొనే విదంగా గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు.అదేవి ధంగా దేశంలో అత్యున్నత స్థాయి గల న్యా య సుప్రీంకోర్టు ఏ బి సి డి వర్గీకరణ ఆయా రాష్ట్రా ప్రభుత్వాలు నిర్ణ యం తీసుకొని ఏ బి సి డి వర్గీకరణ చేయ వచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చారని అన్నా రు దాన్ని త్వరగా అమలు చేసే విధంగా మాదిగలు మరింత ఉద్రికతంగా ఉద్యమాల ను చేపట్టి గ్రామస్థాయి నుండి మాదిగ బిడ్డ లైన విద్యావంతులను యువకులను పెద్ద ఎత్తున చైతన్యం చేసి ఆయా రాష్ట్ర ప్రభు త్వాలు వర్గీకరణ చేసేవరకు పోరాటాలు ని ర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో ఎంఎస్పి పార్టీ పత్తికొండ మండల అధ్యక్షులు ముత్యాలమనోహర్.జే.రవికు మార్.మనోజ్,సూరి, ఆంధ్రయ.సజ్జప్ప, గాదిలింగప్ప. రాముడు,తాగూర్,గిడ్డయ్య.భీమన్న.హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఎస్ రాయవరం మండలం అఖండ భూమి అక్టోబర్ 15** మండలంలో ఎస్ రాయవరం గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి సౌజన్య మాట్లాడుతూ వరి పొలాలు సందర్శించి చీడ పీడల నివారణ చర్యలు తె లి య ం జే య ం డ వై ం ది . ఆకుముడత/నాము/తెల్ల తెగులు గొ0గళి పురుగు ఆకు ముడతలో వు0డి పత్రహరితాన్ని గోకి తినివేయట0 వలస ఆకులు తెల్లబడతాయి.పోటాకు దశలో నష్ట0 ఎక్కువ.నివారణజి పిలక దశలో తాడుతో చేనుకు అడ్డ0గా 2-3 సార్లు లాగితే పురుగులు క్రి0దపడిపోతాయి. క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక ఎసిఫేట్ 1.5 గ్రా లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జి ఎకరాకు 8 కిలోల వేయాలి. సుడిదోమ గోధుమ వర్ణపు/ తెల్లుమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటి మట్ట0 పై వుండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయి.పైరు సుదులు సుదులుగా ఎండిపోతుంది.నివారణజి తట్టుకొనే రకాలు సాగు చేయాలి. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి. ప్రతి రె0డు మీ.లకి 20 సెం.మీల బాటలు వదలాలి. ఇతోఫెన్ ప్రాక్స్ 1.5 మి.లి. లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక థమోమెథోకామ్ 0.20 గ్రా. లేక బి.పి.య0.సి. 2 మి.లీ లేక మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ , లీటరు నీటికి కలిపి వాడాలి లేదా ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు వాడాలి.పొడతేగులు లేక మాగు తెగులు: దుబ్బు చేసే దశ నుండి కా0డ0/మట్ట/ఆకులపై మచ్చలు పెద్దవై పాముపోడ మచ్చలుగా ఏర్పడుతు0ది మొక్కలు,పైరు పూర్తిగా ఎండిపోతాయి. నివారణజి విత్తనశుద్ధి, సిఫారసు చేసిన నత్రజనిని 3-4 సార్లు వేయాలి.గట్ల పెన ,చెనులో కలుపు లేకుండా చూదాలి.ప్రోపికోనజోల్ 1 మి.లీ.లేక హెక్సాకోనజోల్ 1 మి.లీ .లేక వాలిడామైసిన్ 2 మి.లీ .లీటరు నీటికి కలిపి 15రోజులకొకసారి రెండు పర్యాయాలు మ0దు ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఆమె రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలైన టిడిపి నాయకులు సుంకర శ్రీనివాసరావు. నాయకులు వ్యవసాయ అధికారులు ప్రజలు రైతులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




**రాంబిల్లి మండలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 15** మండలంలో మర్రిపాలెం గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సుమంత మాట్లాడుతూ వరి పొలాలు సందర్శించి చీడ పీడల నివారణ చర్యలు తెలియజేయడమైంది . ఆకుముడత/నాము/తెల్ల తెగులు గొ0గళి పురుగు ఆకు ముడతలో వు0డి పత్రహరితాన్ని గోకి తినివేయట0 వలస ఆకులు తెల్లబడతాయి.పోటాకు దశలో నష్ట0 ఎక్కువ. నివారణజి పిలక దశలో తాడుతో చేనుకు అడ్డ0గా 2-3 సార్లు లాగితే పురుగులు క్రి0దపడిపోతాయి. క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక ఎసిఫేట్ 1.5 గ్రా లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జి ఎకరాకు 8 కిలోల వేయాలి. సుడిదోమ గోధుమ వర్ణపు/ తెల్లుమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటి మట్ట0 పై వుండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయి.పైరు సుదులు సుదులుగా ఎండిపోతుంది. నివారణజి తట్టుకొనే రకాలు సాగు చేయాలి. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి. ప్రతి రె0డు మీ.లకి 20 సెం.మీల బాటలు వదలాలి. ఇతోఫెన్ ప్రాక్స్ 1.5 మి.లి. లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక థమోమెథోకామ్ 0.20 గ్రా. లేక బి.పి.య0.సి. 2 మి.లీ లేక మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ , లీటరు నీటికి కలిపి వాడాలి లేదా ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు వాడాలి. పొడతేగులు లేక మాగు తెగులు:దుబ్బు చేసే దశ నుండి కా0డ0/మట్ట/ఆకులపై మచ్చలు పెద్దవై పాముపోడ మచ్చలుగా ఏర్పడుతు0ది మొక్కలు,పైరు పూర్తిగా ఎండిపోతాయి. నివారణజి విత్తనశుద్ధి, సిఫారసు చేసిన నత్రజనిని 3-4 సార్లు వేయాలి.గట్ల పెన ,చెనులో కలుపు లేకుండా చూదాలి.ప్రోపికోనజోల్ 1 మి.లీ.లేక హెక్సాకోనజోల్ 1 మి.లీ .లేక వాలిడామైసిన్ 2 మి.లీ .లీటరు నీటికి కలిపి 15రోజులకొకసారి రెండు పర్యాయాలు మ0దు ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఆమె రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం శ్రీనివాసరావు, మత్స్యకార శాఖ అధికారి సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలైన టిడిపి నాయకులు . వ్యవసాయ అధికారులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి గిరిజన ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 15:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి కొణిదెల.పవన్ కళ్యాణ్ సంకల్పంతో ,రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పండగ ప్రగతికి అండగా అనే కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం కుమ్మరి పుట్టు గ్రామం పరిధిలో, మంగళవారం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఉమ్మడి పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి విశాఖపట్నం జిల్లా రూరల్ జనసేన పార్టీ కార్యదర్శి ఉల్లి సీతారాం తెలిపారు... అక్టోబర్ 14 నుండి 20 వ వరకు జరిగే గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు.. మొదటి సారిగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి జరగడం మొదటి సారి అని అన్నారు... అలాగే వివిధ గ్రామాల్లో శంకుస్థాపన చెయ్యడం జరిగిందని తెలిపారు...పాడేరు మండలం,ముంచంగి పుట్టు పంచాయతీ, కవురాయి గ్రామాల్లో 8లక్షలు సీసీ రోడ్ల కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.. పాడేరు మండలం గుత్తుల పుట్టు పంచాయతీ డబ్బాపుట్టు గ్రామంలో గ్రామ అభివృద్ధికి 7లక్షలు అని తెలిపారు...అలాగే గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ప్రధాని ఫోటో అలాగే చంద్రబాబు నాయుడు ఫోటో పవన్ కళ్యాణ్ ఫోటో ఉండవలసిందే అని జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు... జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిపల్లె పండుగ వారోత్సవాలు గిరిజన ప్రాంత అభివృద్ధి చాలా ప్రత్యేకమైందని అన్నారు... అలాగే ఉచిత హామీలతో లభామేంటి అని, రాష్ట్రం అభివృద్ధి అవ్వడం ముఖ్యమని తెలియజేశారు...అలాగే అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలకు సులభంగా దొరికిన అస్త్రం ఉచితం అని ఏదేశమైనా ప్రాజెక్టులు రోడ్ల నిర్మాణం, ఉపాధి పోత్యాకాలకు వంటివి ప్రకటించాలని తెలిపారు... గత వైసీపి ప్రభుత్వం కరెంట్ ఫ్రీ ఆనేటి విధంగా అకౌంట్లోకి డబ్బులు బదిలీతో రాష్ట్ర ఖజానాలు ఖాళీ అవ్వడం రాష్ట్ర ప్రజలు చూస్తూనే ఉన్నారని అన్నారు రాష్ట్రాన్ని అంధకారంలోకి వెళ్లడానికి కారణం వైసీపి ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రాన్ని మంచి దారిలో పెట్టుకోవడడం మన గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో అవసరం అన్నారు...అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 6 నెలలలోనే గ్రామాలు అభివృద్ధి చెందడం చాలా ఆనందంగా వుంది అని తెలిపారు ... గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజిలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కూటమి నాయకులలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు... కూటమి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా నిజమైన గ్రామ అభివృద్ధికి కృషి చేసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనం రుణపడి ఉండాలని అలాగే గిరిజన ప్రాంత అభివృద్ధికి మనం అందరం ఐకమత్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర నాగరాజు, బుర్ర విజయ రాణి,జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు, నందోలి.మురళీ కృష్ణ, జనసేన పార్టీ వీరమహిళ అధికార ప్రతినిధి బొనుకుల. దివ్యలత జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్ సీనియర్ నాయకులు పాంగి.శివాజీ, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్,మండల నాయకులు ముదిలి. సుబ్బారావు, టీడీపీ నాయకులు, దపోటి. వెంకట రమణ, కిందంగి. సర్పంచ్. దుంబేరి.విశ్వనాథం, రేగం. కొండబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డాక్టర్ అశోక్





### అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ అశోక్

### పల్లె పండుగ కార్యక్రమాలలో పలు రహదారులకు శంకుస్థాపన

**ఇచ్చాపురం అక్టోబర్-15( అఖండ భూమి ):** రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని , రాష్ట్రంలో అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించడం పట్ల ప్రజల సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ అన్నారు. ఇచ్చాపురం మున్సిపాలిటీలోని అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ మంగళవారం ప్రారంభించారు. స్వయంగా ఎమ్మెల్యే వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆహారం నాణ్యత పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తీసివేసి పేదవారికి ద్రోహం చేసిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు.పల్లెల్లో జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకం లో భాగంగా నూతన రహదారులు నిర్మించడం కోసం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నందికి జానీ,కాళ్ళ జయదేవ్ యాదవ్ , జన్నెల సంతోష్, కాళ్ళ దిలీప్ యాదవ్, పత్రి తవిటయ్య, పూనా సంతోష్ కుమార్, దక్కత కామేష్ రెడ్డి, ఆసి లీలారాణి తదితరులు, జనసేన ఇంచార్జ్ రాజు బిజెపి నేతలు మంగి లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మృతి

టిడిపి పార్టీకి తీరని లోటు..

డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి..



**వెల్దుర్తి అక్టోబర్ 15 (అఖండ భూమి) :** టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేసి ఎంతో గుర్తింపు పొందిన సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి మృతి చెందడం పార్టీకి తీరని లోటుగా మారిందని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమాకాంతారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ... వెల్దుర్తి మండలంలో పార్టీకి పెద్దదిక్కుగా ఉన్నటువంటి బొమ్మన శివశంకర్ రెడ్డి లేకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. పార్టీని నమ్ముకొని ప్రజలకు ఎన్నో సేవలు చేసి గుర్తింపు పొందిన వ్యక్తి బొమ్మన శివశంకర్ రెడ్డి అని అన్నారు. అనంతరం బొమ్మన శివశంకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. డోన్ ఎమ్మెల్యే వెంటా టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మన శివ శంకర్ రెడ్డి మృతి

టిడిపి పార్టీకి తీరని లోటు

బొమ్మన శివశంకర్ రెడ్డి అంతక్రియలో పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు...





**వెల్దుర్తి అక్టోబర్ 15 (అఖండ భూమి) :** వెల్దుర్తి పట్టణానికి చెందిన బొమ్మన శివశంకర్ రెడ్డి మృతి మండల ప్రజలకు తీరనిలోటు అని మండలాలు టిడిపి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బొమ్మన శివశంకర్ రెడ్డి అంతక్రియలకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా బొమ్మన శివశంకర్ రెడ్డి తనయుడు బొమ్మన రమాకాంతరెడ్డిని పరామర్శించి ఓదార్చడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి టిడిపి కండువా కప్పుకొని ప్రజలకు ఎంతో సేవ చేసినందుకు ఆయన మృతదేహానికి టిడిపి పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీ తరఫున అభినందించడం జరిగింది. అనంతరం బొమ్మన శివ శంకర్ రెడ్డి అంతక్రియల యాత్ర లో పాల్గొని ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు, మాజీ జెడ్పిటిసి సంజన్నగౌడ్, టిడిపి మండల అధ్యక్షులు టి. బలరాం గౌడ్, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, సుధాకర్ గౌడ్ మండలంలోని ప్రముఖ టిడిపి నాయకులు యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రను భాజా భజంత్రీలు మేళతాళాలతో బొమ్మన రమాకాంత రెడ్డి వారసత్వంగా అంతక్రియలు నిర్వహించారు. టిడిపి పార్టీ కి ఆయన లేని లోటు తీరనిది అని పలువురు చర్చించుకుంటున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు టిడిపి పార్టీలోనే ఉండి పార్టీకి ఎన్నో సేవలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈయన మరణ వార్త మండలంలోని టిడిపి నాయకులు వచ్చి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై సుప్రీంకోర్టులో పిటిషన్



ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చే ఉచితాలను లంచాలుగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఉచితాలపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు ఇచ్చింది.కర్ణాటక రాజధాని బెంగళూరుకు చెందిన లాయర్ శశాంక్ జే శ్రీధర దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. లోక్‌సభ, అసెంబ్లీ సహా ఇతర ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని పార్టీలు ఇచ్చే ఉచిత హామీలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ తన పిటిషన్‌లో సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో పార్టీలు ఇచ్చే ఉచితాలను లంచంగా పరిగణించాలని కోరారు. అంతేకాకుండా ఉచితాల నియంత్రణకు ఈసీ కఠిన చర్యల చేపట్టాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే ఉచితాలపై గతంలో దాఖలైన వివిధ పిటిషన్లు అన్నింటినీ కలిపి విచారిస్తామన్న సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా చూడాలని పిటిషనర్ కోర్టుకు విన్నవించారు. ఈ మేరకు వెంటనే కఠిన చర్యలు తీసుకునేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని పేర్కొన్నారు. పార్టీలు ఉచిత వాగ్దానాలు చేయకుండా కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో పార్టీలు తమ గెలుపు కోసం ఇచ్చే ఉచిత హామీల కారణంగా ఆయా ప్రభుత్వాల ఖజానాపై మోయలేని భారం పడుతోందని తన పిటిషన్‌లో లాయర్ శశాంక్ జే శ్రీధర తెలిపారు. పిటిషనర్ అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్.. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసులతో కలిపి విచారణ జరపాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే కేంద్రానికి, ఈసీకి తాజాగా నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో పార్టీలు, నాయకులు ప్రకటించే ఉచిత వాగ్దానాలు.. ఎన్నికల్లో ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. అంతేకాకుండా ఎన్నికల పారదర్శకతను దెబ్బతీస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు.

## పోటీ రాజకీయ పార్టీల మధ్య కాదు కుటుంబ సభ్యుల మధ్యే



దేశంలో మరో ఎన్నిక నగరా మోగింది. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. అక్టోబర్ 22న నోటిఫికేషన్, నవంబర్ 20న పోలింగ్ , నవంబర్ 23న ఫలితాలు వెలువడనున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 సీట్లు ఉండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 145 సీట్లు మెజార్టీ కావాల్సి ఉంటుంది. ఈసారి రాష్ట్రంలో మొత్తం కూడా సింగిల్-ఫేజ్‌లోనే ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. రాష్ట్రంలోని ఓటర్లలో 4.97 కోట్ల మంది పురుషులు మరియు 4.66 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 9.63 కోట్ల ఓటర్లు ఈసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. దాదాపు 21 లక్షల మంది తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.దీంతో ఈసారి మహారాష్ట్రలో ఏ పార్టీ విజయం సాధించాలనేది కొత్త ఓటర్ల చేతిలో ఉందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో అక్కడి ప్రజలు ఏ పార్టీకి అండగా నిలవలేదు. దీంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. శివసేన మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ , కాంగ్రెస్ మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఉద్ధవ్ థాకరే సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు.అయితే ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో శివసేన మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో విభేదాలు చోటు చేసుకున్నాయి. శివసేన నుంచి ఏక్‌నాథ్ షిండే ,ఎన్‌సీపీ అజిత్ పవార్..ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీతో చేతులు కలిపారు. దీంతో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కూలిపోయింది.బీజేపీ మద్దతుతో ఏక్‌నాథ్ షిండే మహారాష్ట్ర సీఎంగా కొనసాగుతున్నారు. ఇటువంటి తరుణంలో ఈసారి జరగబోయే ఎన్నికలు మరింత రసవత్తరంగా మారుతాయని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. ఏక్‌నాథ్ షిండే సీఎం కుర్చీతో పాటు శివసేన పార్టీ గుర్తును సైతం చేజిక్కించుకోవడంతో ఉద్ధవ్ థాకరేకు పెద్ద ఎదురు దెబ్బే అని చెప్పాలి. ఎటువంటి గుర్తు లేకపోయినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి గట్టి షాక్ ఇస్తూ ఉద్ధవ్ థాకరే యొక్క సేన (%ఖదీ%) ముంబైలో గణనీయమైన విజయాన్ని సాధించింది. పార్టీ పేరు, గుర్తును కోల్పోయినప్పటికీ, బాల్ థాకరే వారసత్వానికి అతని వాదనను బలపరిచి, నాలుగు స్థానాలకు మూడు స్థానాలను గెలుచుకుంది.

# ఆర్టీసీ కాంప్లెక్స్ లోపల మార్గంలో నుండి బైకు, ఆటో, వాహనాలు ప్రయాణాలు చేస్తే ఇకపై చర్యలు తప్పవు

ఆర్టీసీ డిపో మేనేజర్ వెల్లడి.



**నర్సీపట్నం, అక్టోబర్-15( అఖండ భూమి ):** నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ లో బైకులు ఆటోలతో ప్రయాణాలు చేయడానికి నర్సీపట్నం కాంప్లెక్స్ లోపల మార్గం గుండా అవతలి వేరొక రోడ్డుకి వెళ్లేందుకు కాంప్లెక్స్ మార్గంలో వెళ్లడాన్ని కాంప్లెక్స్ అడ్డదారి మార్గంగా వాడే వారిగా కనిపిస్తున్నారు తప్ప కానీ జరగబోవు ప్రమాదాలు పట్ల దృష్టి సారించడం లేదన్నట్టుగా కనిపిస్తున్నారు. మెయిన్ రోడ్డు మార్గంగా కాంప్లెక్స్ పక్కన గల శారదానగర్కు వెళ్లడం కంటే కాంప్లెక్స్ లోపల మార్గంలో గుండా వెళ్లడమైతే సులువైన మార్గంగా ఎన్నుకొని వాహన ప్రయాణాలు చేసేస్తూ ఇటు ప్రయాణికులకు ఆటో బస్సులు నడుపు ఆర్టీసీ డ్రైవర్లకు పలు సమస్యలు సృష్టించే వారిగా కనిపిస్తున్నారు. అలాగే ఇలాంటి అడ్డదారి ప్రయాణాల కారణాలతోనే మరికొందరు మరికొందరు ఇటు కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు నుండి శారదానగర్ వైపు వెళ్ళుట గాని, అటు సరదా నగర్ నుండి కాంప్లెక్స్ లోపల మార్గం ద్వారా వెళ్ళుట వచ్చుట ప్రయాణాలు చేయడం వంటివి గాని సులువుగా ఉందని ఎన్నాళ్లు చేసేందుకు అలవాటు పడే వారిల కనిపిస్తున్నారు తప్ప జరగబోయే ప్రమాదాలను గ్రహించడం లేదన్నట్లుగానే చెప్పాలి. గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలని ఆతృతను కనపడుతున్నారే తప్ప ప్రాణాలను ప్రమాదాలను లెక్కచేయకుండా ప్రయాణాలు చేసినట్లుగా కనిపించే వారి పట్ల ఇకపై కఠిన చర్యలు తీసుకోవాలన్నట్లుగా స్థానికంగా అందరూ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. అంతేకాకుండా దీనికి తోడు నిత్యం ప్రయాణాలు చేసే ప్రయాణికులతో రద్దీగా ఉండే కాంప్లెక్స్ వాతావరణం అనే విషయాన్ని కూడా మరిచి కొందరు ఆకతాయి యువకులు వంటి వారు బస్సులు దిగేటప్పుడు ఎక్కేటప్పుడు జనాలు మధ్యలో నుండే వాహనాలు మితిమీరిన వేగంతో నడిపేవారిగాకనిపిస్తున్నారు. అధిక స్పీడ్ తో బైకులు తోలేటట్లుగా కనిపించే వీరు మీరు ప్రయాణికులను బెంబేలు ఎత్తేలా చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రయాణికుల సైతం చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ డిపో నుండి బస్సులు బదులు క్రమంలో వెనుక వైపుగా బస్సులు టర్న్ తీసుకునే క్రమంలో బస్సు వెనుకకు వస్తుందని తెలిసినప్పటికీ బైకుల ప్రయాణాలతో అడ్డుగోలుగా వస్తూ పలు ఇబ్బందులు కలిగించే వారిలా కనిపిస్తున్నారని డ్రైవర్ల సైతం తెలియపరుస్తున్నారు. దీంతో కదిలే బస్సులను చూసి మిగతా బైకు వాహన తప్పించుకునే వారిలా జాగ్రత్తలు పడేవారిలా కనిపించకుండా ఆర్టీసీ బస్సులు నడుపు బస్సు డ్రైవర్ లే కాంప్లెక్స్ లోపల మార్గంలో వీరిని చూసి ఆగవలసిన తప్పించుకుని వెళ్లాల్సిన పరిస్థితి కాంప్లెక్స్ నందు ఇబ్బందికరంగా ఉంటుందని అంటున్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఇబ్బంది సమస్యలుగా కనిపిస్తున్న ఆర్టిసి డిపో మేనేజర్ ధీరజ్ గారు మాట్లాడడం జరిగింది. కాంప్లెక్స్ లోపల మార్గం గుండా ప్రయాణాలు చేయడం వంటివి ప్రమాదాలని తెలిసిన ప్రయాణాలు చేసేవారిగా కనిపించేవారు పట్ల ఇదివరకు కాంప్లెక్స్ సిబ్బంది బయట వాహనాలతో వచ్చేవారిని ఎవర్ని కాంప్లెక్స్ లోపల మార్గంకుండా ప్రయాణాలు చేయనవ్వకుండా పహారా కాయడం వంటి ఏర్పాటు జరిగిందని అన్నారు. అయితే గడిచిన పండుగ ఉత్సవాల కారణంగా మరలా బయట వాహనాలతో ప్రయాణాలు చేయడం వంటివి పునరావృతం అవుతున్నట్లుగా కనిపిస్తున్నాయని అన్నారు. అలాగే కాంప్లెక్స్ లోపల ద్వారా ప్రయాణాలు చేయకూడదని సిబ్బంది వాహనదారులతో చెప్పే క్రమంలో సిబ్బందిపై కూడా దాడి చేయబోయే విధంగా దురుసుగా ప్రవర్తించే వారి సంఘటనలు కూడా ఇక్కడ జరిగి ఉన్నాయని ఈ సందర్భంగా తెలియపరిచారు. కావున ఇక్కడ నెలకొన్న డ్రైవర్ల, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగ్గుముఖం పట్టించాలని ఉద్దేశంగా మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడి కాంప్లెక్స్ నందు పోలీసు వారి సహాయక సహకారాలు అవసరమైనట్లుగా తెలిపారు. ఇకపై కాంప్లెక్స్ లోపలి మార్గంలో నుండి ప్రయాణాలు చేసేలా కనిపించే బైకు ఆటోలు వాహనదారులపై పోలీసు వారు పహారాగా ఉండి కాంప్లెక్స్ లోపల నుండి ప్రయాణాలు చేసేవారిపట్ల కేసులు చర్యలు తీసుకోవడం వంటివి జరిగితే తగ్గించవచ్చని డ్రైవర్లు ప్రయాణికులు కూడా తమతమ అభిప్రాయాలను ఇదే తీరుగా వ్యక్తం చేసే వారిగా కనిపిస్తున్నారు. ఇలాగైతే ప్రయాణాలు చేసే వారికి ప్రయాణికులు కే గాని ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియపరుస్తున్నారు. కావున ఇకపై ఆర్టీసీ కాంప్లెక్స్ లోపల మార్గంగా బయట వాహనదారులు ఎవరు ప్రయాణాలు చేసిన పహారాగా ఉండే ఆర్టీసీ సిబ్బందిపై ఎలాంటి వాగ్వాదాలు చేసేవారిలా కనిపించిన వారిపై చర్యలు తీసుకోక తప్పదంటూ ఈ సందర్భంగా తెలియపరిచారు.

## యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వైద్య-సిబ్బంది 4 నెలలు కాలపరిమితి

# ముగిసిన సిరప్ ను బాలుడికిచ్చిన వైనం అపస్మారక స్థితిలో బాలుడు







**యానం అక్టోబర్-15( అఖండ భూమి ):** యానం వెంకట్ నగర్-కు చెందిన కొప్పిశెట్టి జోష్ణవ్ వెంకటకృష్ణ 18 నెలల బాలునకు నీరసంగా ఉందని మంగళవారం ఉదయం యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి పిల్లవాని తండ్రి తీసుకువెళ్లి చిన్నపిల్లల వైద్యులకు చూపించగా, జ్వరము వచ్చిందని నిర్ధారించిన వైద్యులు ఓ.పి చీటుపై మందులు రాయగా,మందులను ఇచ్చే వార్డులో తండ్రి మందులను తీసుకుని ఇంటికివెళ్లి సిరప్-ను వేయగా కొద్దిసేపటికే పిల్లవానికి వాంతులు అవ్వడంతో సిరప్-పై తేదీ చూడగా 4 నెల క్రితమే కాలం చెల్లిన సిరప్-ను అధికారులు ఇచ్చారని నిర్ధారించుకుని వెంటనే పిల్లవానిని మళ్లీ యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తీసుకువచ్చి సంబంధిత వైద్యులు/ అధికారులతో జరిగిన విషయము చెప్పి, బాలునకు వేసిన సిరప్-కాలం చెల్లిందని చూపించగా,ఈ సిరప్- ను యానం ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో ఇవ్వలేదని సంబంధిత వైద్యులు/అధికారులు చెప్పగా ఒక్కసారిగా అవాక్కైన తండ్రి, ఇది యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఇచ్చారని ఓ.పి చీటిపైన కూడా రాశారని బ్యాచ్ నెంబర్ కూడా చూడమని చెప్పగా వెంటనే అక్కడున్న సంబంధిత వైద్యులు/ అధికారులు నీళ్లు-నమలగా పిల్లవాని తండ్రి ఎం.ఎల్.సి రాయించి దీనికి బాధ్యులు అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పుదుచేరి లెఫ్టినెంట్ గవర్నర్ కి, ఆరోగ్యశాఖ సెక్రటరీకి, ప్రాంతీయ పరిపాలనాధికారికి, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పిల్లవాని తండ్రి ఓ.ప్రకటనలో తెలిపారు.

# యువతకు అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రదాత




**ఇచ్ఛాపురం అఖండ భూమి:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను స్వర్ణ భారతి విద్యాసంస్థల ఆవరణలో ఆ సంస్థ చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. చాట్ల తులసీదాస్ రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ తులసి దాస్ రెడ్డి, కోఆర్డినేటర్ నీలిమారెడ్డి మాట్లాడుతూ... అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు.అత్యంత నిజాయితీతో, నిబద్ధతతో కొనసాగిన అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. విద్యార్థులు యువత అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు వారి పర్మిషన్ లేకుండా ఫంక్షన్లకు, ఊరేగింపులకు డీజే సౌండు బాక్సులు పెట్టవద్దు



ఆలమూరు ఎస్సై ఎం.అశోక్.

**ఆలమూరు (అఖండ భూమి):** ఆలమూరు పోలీస్ ఎస్సై ఎం.అశోక్ ఆలమూరు మండల పరిధిలో ఉన్న డీజే సౌండ్ సిస్టమ్ లను నిర్వహించే వాటి యజమానులతో మంగళవారం పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏ విధమైన ఫంక్షన్లకైన, ఊరేగింపులకైన పోలీసు వారి పర్మిషన్ లేకుండా డీజే సౌండు బాక్సులు పెట్టవద్దని అన్నారు. కారణం ఇటీవల అమలాపురంలో ఒక యువకుడు డీజే సౌండు బాక్స్ ల ఎఫెక్ట్ వలన హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయినందున భవిష్యత్తులో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్సై వారితో అన్నారు. సరైన నియమ నిబంధనలను పాటించవలెనని అన్నారు. అలాగే ఎటువంటి అశ్లీల నృత్యాలు జరుగకుండా చూడాలని, సౌండ్ పొల్యూషన్ కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని యాజమాన్యానికి తగు సూచనలు ఇచ్చినారు. నిబంధనలు పాటించనిచో సౌండ్ సిస్టమ్స్ ని సీజ్ చేస్తామని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న సౌండ్ సిస్టమ్ యజమానులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి మృతదేహానికి.. పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జర్నలిస్టులు



**వెల్దుర్తి అక్టోబర్ 15 (అఖండ భూమి) :** వెల్దుర్తి మండలానికి చెందిన జర్నలిస్టులు బొమ్మన శివశంకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు టిడిపి పార్టీకి సేవలు చేసి గుర్తింపు పొందిన వ్యక్తి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలంలో టిడిపి పార్టీలోనే అగ్రస్థానం సాధించుకున్న వ్యక్తిగా మెలిగిపోయినట్లు తెలిపారు. టిడిపి పార్టీకి అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, కార్యకర్తలకు భరోసాగా ఉంటూ, పార్టీ ఆదేశించిన ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహింప చేయడం పలు కార్యక్రమాలను గుర్తింపులోకి తీసుకురావడం బొమ్మన శివశంకర్ రెడ్డి కే దక్కుతుందని జర్నలిస్టులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చంద్రశేఖర రావు, అమీర్, ఈశ్వరయ్య, రాజశేఖర్, చిన్న రాజు, దస్తు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమవిద్యుత్ వైర్ల తో అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు

కొయ్యూరు సీఐ వెంకటరమణ





**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 15:** అక్రమ విద్యుత్ వైర్ల ఏర్పాటుతో అడవి జంతువులనుహతమారిస్తే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. మండలంలోని రేవళ్ల పంచాయతీ నిమ్మలపాలెం గ్రామాన్ని మంగళవారం సందర్శించిన సీఐ గ్రామస్తులతో సమావేశమై వన్యప్రాణుల వధ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ గంజాయి సాగు రవాణా చట్ట వ్యతిరేకమని, అటువంటి చర్యలకు పాల్పడితే జైలు పాలు తప్పదని హెచ్చరించారు. అలాగే వ్యవసాయ పొలాలు అటవీ భాగాల్లో విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసి, వన్యప్రాణులు జంతువులను వేటాడే చర్యలకు పాల్పడితే శిక్షతప్పదని హెచ్చరించారు. అనంతరం కొయ్యూరు గురుకుల పాఠశాలను సందర్శించిన పోలీసులు విద్యార్థుల సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు. గంజాయి మత్తు పదార్థాలకు బానిసై బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.